ఎడిటర్ : [illegible]

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్, శనివారం 3 జనవరి 2026 సంపుటి 100 సంచిక :56 పేజీలు 8వెల/5 రూ

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krish-

## మా జోలికొస్తే భారీ మూల్యం తప్పదు !

**మీకెలా బుద్ధి చెప్పాలో మాకు తెలుసు ట్రంప్ హెచ్చరికలకు ఇరాన్ చీఫ్ దీటైన సమాధానం**



టెహ్రాన్, జనవరి 2 తరంగాలు:
ఇరాన్‌లో వెల్లువెత్తుతున్న ప్రజల నిరసనలపై అమెరికా అధ్యక్షుడు డోనాల్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. శాంతియుతంగా నిరసన చేస్తున్న ప్రజలపై ఇరాన్ ప్రభుత్వం దాడులు చేస్తే ఊరుకోబోమని, తాము యుద్ధనికైనా సిద్ధంగా ఉన్నామని ట్రంప్ సోషల్ మీడియా వేదికగా హెచ్చరించారు. నిరసనకారులను పొట్టనపెట్టుకోవడం ఇరాన్‌కు అలవాటేనని.. మళ్లీ ఇరాన్ అలాంటి పనే చేస్తే అమెరికా రంగంలోకి దిగుతుందని ప్రకటించారు.

## మూసీపై ముందుకే



- సబర్మతి రివర్ ఫ్రంట్ తరహాలోనే అభివృద్ధి
- రెండేళ్లలో మూసీకి గోదావరి జలాలు
- రూ. 7 వేల కోట్లతో తరలించేందుకు చర్యలు
- మొదటి దశలో 21 కి. మీ మేర అభివృద్ధి మార్చి 31 లోగా అంచనాలు సిద్ధం చేసి టెండర్లు
- ఆగర్భ శ్రీమంతుల ఫామ్ హౌస్‌ల కాలుష్యంపై ఉక్కు పాదం
- నల్లగొండ ప్రజలకు మూసీ కాలుష్యంతో శిక్ష.. మూసీ పునరుజ్జీవంతో మతసామరస్యాన్నీ చాటబోతున్నాం
- మూసీ పరీవాహక
- ప్రాంతాన్ని నైట్ ఎకానమీగా తయారుచేస్తాం

**అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్, జనవరి 2 తరంగాలు: :
మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు మొత్తం పూర్తిస్థాయిలో డీపీఆర్ సిద్ధం కావడానికి ఏడాది సమయం పడుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అంచనాలు లేకుండా టెండర్లు ఇచ్చి కాంట్రాక్టర్ల నుంచి తాము కమీషన్లు కొట్టదలచుకోలేదని వ్యంగ్యంగా అన్నారు. డీపీఆర్ సిద్ధమయ్యాక అసెంబ్లీలోనే ప్రవేశపెట్టి అందరి సలహాలు, సూచనలు తీసుకుంటామని, ఇందులో దాపరికమేమీ లేదన్నారు.మూసీ ప్రాజెక్టు కోసం మెసర్స్ మీన్ హార్ట్ సింగపూర్ ప్రైవేట్ లిమిటె డ్, మెసర్స్ కుష్మన్ అండ్ వేక్ ఫీల్డ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మెసర్స్ ఆర్ఐఓఎస్ డిజైన్ స్టూడియో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నామని వివరించారు. గుజరాత్ సబర్మతీ నది ప్రక్షాళన సమయంలో 60 వేల కుటుంబాలను తరలించారని, ఉత్తరప్రదేశ్‌లో గంగా నది ప్రక్షాళన చేసి రివర్ ఫ్రంట్ కట్టుకున్నారని, అదే తరహాలోనే మూసీని కూడా అభివృద్ధి చేస్తామన్నారు. రాబోయే రెండేళ్లలో గోదావరి జలాలను మూసీకి తరలిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రూ.7 వేల కోట్లతో గోదావరి జలాలను తరలించి మూసీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనుకుంటున్నామని తెలిపారు. 20 టీఎంసీల్లో 15 టీఎంసీలు తాగు నీటి అవసరాలకు, 5 టీఎంసీలు మూసీలో నిరంతరం శుద్ధమైన

వివరాలు 2లో..



నాటి చట్టం..

## ఓ నిశ్శబ్ద విప్లవం

**పేదలు ఆత్మ గౌరవంతో బతికేందుకే కాంగ్రెస్ సర్కారు తెచ్చిందిఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

హైదరాబాద్, జనవరి 2 తరంగాలు:
"మహాత్మాగాంధీని ఆనాడు భౌతికంగా తొలగించారు. ఇప్పుడు పేరును తొలగిస్తున్నారు. ఆయన సిద్ధాంతాలను మాత్రం ఎన్నటికీ తొలగించలేరు" అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క స్పష్టంచేశారు. ఉపాధి హామీ పథకంపై శాసనసభలో శుక్రవారం జరిగిన స్వల్పకాలిక చర్చలో ఆయన మాట్లాడుతూ... "పేదలు పని కోసం యాచించకూడదని, వారికి హక్కుగా పని కల్పించాలన్న సంకల్పంతోనే సోనియా, మన్మోహన్‌సింగ్‌లు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(నరేగా) తెచ్చారు.

## నాటి చట్టం.. ఓ నిశ్శబ్ద విప్లవం

- మహిళల ఆర్థికాభివృద్ధికి డెయిరీ చేయూత
- పాల సేకరణ, విక్రయాల్లో మహిళల భాగస్వామ్యం
- టీజీడీడీసీఎఫ్ ప్రత్యేక చొరవ తీసుకుని మహిళలకు శిక్షణ వేలాదిమందికి ఉపాధి అవకాశాలు




హైదరాబాద్, జనవరి 2 తరంగాలు:
గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలో పేతం చేసేందుకు, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు విజయ తెలంగాణ డెయిరీ సమగ్రమైన ప్రణాళికలు అమలు చేస్తున్నది. తద్వారా మహి ళల స్వయం ఉపాధికి చేయూతనిస్తున్నది. 'ఇందిరా మహిళా శక్తి' పథకంలో భాగం గా డెయిరీ యాజమాన్యం తన వ్యాపారంలో మహిళా స్వయం సహాయక సం ఘాల (ఎస్‌హెచ్‌జీ) భాగస్వాములను చేసింది.తెలంగాణ స్టేట్ డెయిరీ డెవలప్‌మెంట్ కో–ఆపరేటివ్ ఫెడరేషన్ (టీజీడీ డీసీఎఫ్) చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి,సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ ప్రత్యేక చొరవ తీసుకుని మహిళల ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తున్నారు. ఇప్పటికే సోలార్ ప్లాం ట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సుల నిర్వహణలో దూసుకుపోతున్న మహిళా సంఘాలు తాజాగా డెయిరీ రంగంలోనూ తమ హవా కొనసాగిస్తున్నాయి. విజయ డెయిరీ పరిధిలో మహిళా స్వయం సహాయక సంఘాలే గ్రామస్థాయిలో పాల సేకరణ ప్రక్రియ

వివరాలు 2లో..

## ఏడీబీ నిధులు 4,100 కోట్లు

**మూసీ జోన్-1 పనులకు.. మూడు కంపెనీల కన్సార్టియం**

**నాలుగు వారాల్లో జోన్-1 డీపీఆర్ పూర్తి మార్చిలో పనులు ప్రారంభం.. రెండేళ్లలో పూర్తి**

**అసెంబ్లీలో మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి**




హైదరాబాద్, జనవరి 2 తరంగాలు:
మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుకు సంబంధించిన జోన్–1 పనులకు రూ. 4,100 కోట్ల నిధులను ఇచ్చేందుకు ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) అంగీకరించిందని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. జోన్––1కు సంబంధించిన డీపీఆర్ తయా రీ కూడా పురోగతిలో ఉందని తెలిపారు. శుక్రవా రం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సందర్భంగా మూసీ పునరుజ్జీవంపై పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి శ్రీధర్‌బాబు సమాధానం ఇచ్చారు.మూసీ నదీ తీర అభివృద్ధి ప్రాజెక్టు కోసం సమగ్ర

వివరాలు 2లో..

ఇండోర్‌లో నీరు కాదు..

## విషం సరఫరా అవుతోంది!



2లో..

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ

కలుషిత నీరు తాగి పది మంది మృతి ఘటనపై ఫైర్

## గాలి ఇంటిముందు గన్ ఫైర్

**బ్యానర్లు కట్టే విషయంలో ఎమ్మెల్యే నారా, ఎమ్మెల్యే గాలి వర్గాల మధ్య వాగ్వాదం**

**ఘర్షణకు దారి తీసి.. రాళ్లు, సీసాలతో పరస్పర దాడులు**

**గాలి జనార్దర్‌రెడ్డి గన్‌మెన్ తుపాకీ లాక్కుని సతీశ్‌రెడ్డి కాల్పులు**

**కాల్పుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రాజశేఖర్ మృతి**

బెంగళూరు, జనవరి 2 తరంగాలు: కర్ణాటకలోని బళ్లారి నగరంలో రాజకీయ కక్షలు శుక్రవారం ఒక్కసారిగా

వివరాలు 3లో..




భూ వివాదాలు లేకుండా

## పట్టాదారు పాస్ పుస్తకాలు

**టెలీకాన్ఫరెన్స్‌లో సిఎం చంద్రబాబు**

అమరావతి జనవరి 2 తరంగాలు:
ప్రజలకు భూ వివాదాలు లేకుండా, రికార్డుల్లో తప్పులు లేకుండా పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని సిఎం చంద్రబాబు తెలిపారు. విదేశీ పర్యటనలో ఉన్న ఆయన శుక్రవారం రాష్ట్ర మంత్రులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నూతన సంవత్సర కానుకగా రాజముద్రతో కూడిన 22 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలతో గ్రామంలో రెవెన్యూ సమస్యలు ప్రజలను పట్టి పీడిస్తున్నాయన్నారు. వివాదాలు లేని స్థలాలను కూడా రీసర్వే పేరుతో అడ్డదిడ్డంగా చేసి వివాదాస్పదంగా చేశారన్నారు. భూమే ప్రాణంగా బతికే రైతులకు భూ సమస్యలు లేకుండా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం అసంబద్ధంగా తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజలకు అభద్రతను దూరం చేశామన్నారు. పాస్‌పుస్తకాల పంపిణీ ప్రతి ఇంట్లో కొత్త సంతోషాన్ని తెస్తోందన్నారు. పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్దిష్ట సమయాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలన్నారు. మంత్రులు, జిల్లా కలెక్టర్లు ఈ విషయంలో ఎక్కువ చొరవ చూపాలన్నారు. పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఏదో ఒక రోజు తాను స్వయంగా పాల్గొంటానన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ.. జనవరి 2 నుంచి



9వ తేదీ వరకు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి షెడ్యూల్ ప్రకటించినట్లు తెలిపారు. తొలిరోజు పంపిణీ కార్యక్రమాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు రాష్ట్ర వ్యాప్తంగా వారి వారి నియోజకవర్గాల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. వేలాది గ్రామాల్లో ఈ కార్యక్రమం పండగ వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రికి మంత్రి వివరించారు. పాస్

వివరాలు 2లో..

ఈవీఎంలపై ప్రజలకు


## అపారమైన నమ్మకం

**కర్ణాటకలో సీఈసీ నిర్వహించిన సర్వేలో వెల్లడి**

**ఈవీఎంలపై 83.61% మందికి సంపూర్ణమైన విశ్వాసం**

**సర్వే ఫలితాలపై బీజేపీ నేతల హర్షం**

**ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌పై విమర్శల వర్షం**



బెంగళూరు, జనవరి 2 తరంగాలు:
ఎన్నికల ప్రక్రియలో కీలకమైన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎంల)పై ప్రజలకు అపారమైన నమ్మకం ఉందని కర్ణాటకలో నిర్వహించిన ఓ తాజా సర్వే స్పష్టం చేసింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈవీఎంలపై ప్రజలకున్న నమ్మకాలను అంచనా వేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) ఈ సర్వే నిర్వహించింది.ఆ సంస్థ బెంగళూరు, బెల్గాం, కలబురగి, మైసూరుతో పాటు మొత్తం 102 అసెంబ్లీ నియోజకవర్గాల్లో

వివరాలు 2లో..

# మూసీపై ముందుకే

మొదటి పేజీ తరువాయి

నీరు పాటించేందుకు ఉపయోగించాలనుకుంటున్నామని వెల్లడించారు. మొదటి దశలో భాగంగా ఉస్మాన్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు, హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు మొత్తం 21 కిలోమీటర్లు అభివృద్ధి చేయాలనుకున్నామని తెలిపారు.రెండు నదుల సంగమంగా బాపూ ఘాట్ వద్ద గాంధీ సరోవర్‌ను అభివృద్ధి చేయబోతున్నామని, మార్చి 31 లోగా అంచనాలు సిద్ధం చేసి టెండర్లు వేసి అభివృద్ధి చేయాలనుకుంటున్నామని సీఎం వివరించారు. దీని కోసం ఏడీబీ రూ. 4.1 వేల కోట్లు రుణం ఇచ్చేందుకు అంగీకరించిందని, గాంధీ సరోవర్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కూడా అనుమతించిందని తెలిపారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సందర్భంగా మూసీ పునరుజ్జీవంపై రేవంత్‌రెడ్డి మాట్లాడారు.మూసా, ఈసా నదుల సంగమం వద్ద మహాత్మా గాంధీ అస్థికలు కలిపిన చోట బాపూ ఘాట్ నిర్మించారని, మానవ నాగరికత నదీ పరీవాహక ప్రాంతంలోనే అభివృద్ధి చెందిందన్నారు. కాకతీ యుల నుంచి నిజాం నవాబుల వరకు సాగు, తాగు నీటి అవసరాలతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి అనుగుణంగా ప్రాజెక్టులు నిర్మించారని, 1908లో నగరాన్ని వరద ముంచెత్తితే, వరద సమస్యకు శాశ్వత పరిష్కారంగా నిజాం సర్కారు ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ ప్రాజెక్టులను నిర్మించిందని గుర్తు చేశారు. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ ఇప్పటికీ హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయని తెలిపారు.అనంతగిరిలో పుట్టిన నీటిలో ఎంతో విలువైన ఔషధ గుణాలున్నయని, 'వికారాబాద్ కా హవా లాఖో మరిదోంఖో దవా' నానుడి కూడా ఉందని గుర్తుచేశారు. కానీ ఆగర్భ శ్రీమంతుల ఫామ్ హౌస్‌ల డ్రైనేజీని ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లలో కలిపితే ఉక్కుపాదం మోపామని తెలిపారు. 'జన్వాడలో, మొయినాబాద్‌లో ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నోళ్లయితే నాపై దాడి చేశారని, ఎన్ని విమర్శలు వచ్చినా వెనక్కి తగ్గకుండా ముందుకు వెళ్లాం.లండన్ థేమ్స్ రివర్, న్యూయార్క్, జపాన్, సౌత్ కొరియా, సింగపూర్ లాంటి దేశాలను పర్యటించాం. ప్రపం చస్థాయి నగరాలన్నీ నదీ పరీవాహక ప్రాం తాలను కాపాడుకున్నాయి. గుజరాత్, యూ పీ, ఢిల్లీలో రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌లను బీజేపీ అభివృద్ధి మంత్రంగా ప్రచారం చేసుకుంది, మేం వాటిని వ్యతిరేకించలేదు, తప్పుపట్టడం లేదు' అని సీఎం చెప్పారు. మతసామరస్యాన్నీ చాటబోతున్నాం..కొంతమంది తనను రియల్ ఎస్టేట్ బ్రో కర్ అంటున్నారని, రియల్ ఎస్టేట్ కూ డా ఒక ఇండస్ట్రీ అని గమనించాలన్నారు. నగరంలో రియల్ ఎస్టేట్ విస్తరిస్తేనే పరిశ్రమలు వస్తాయని, తద్వారా ఉపాధి లభిస్తుందని సీఎం చెప్పారు. హైటెక్ సిటీ నిర్మించాలనుకున్నప్పుడు కూడా ఇలాంటి విమర్శలే చేశారని అన్నారు. రోజురోజుకు పట్టణీకరణ పెరుగుతుందని, రాబోయే 20 ఏండ్లలో 75 శాతానికి పట్టణీకరణ పెరుగుతుందన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో నైట్ ఎకానమీగా తయారుచేస్తామని, ఆ ప్రాంతంలో నష్టపోయే వారికి బ్రహ్మాండంగా ఇళ్లు కట్టిస్తామని స్పష్టం చేశారు.నష్టపోయే వారికి మంచి చేస్తామని చెబుతుంటే.. దాని అలానే ఉంచాలని కొందరు అడ్డుపడుతున్నారని విమర్శించారు. ఇప్పుడు వెళ్లి అక్కడ ఉంటే అక్కడి దుర్భర పరిస్థితులు అర్థమవుతాయని సూచించారు. రూ. 1.5 లక్షల కోట్లతో మూసీ పునరుజ్జీవం చేస్తుంటే, అందులో రేవంత్‌రెడ్డి రూ. 25 వేల కోట్లు తిన్నారని ఆరోపిస్తున్నారని తెలిపారు. వారు కాంట్రాక్టులిచ్చి కమీషన్లు కొట్టినట్టే అనుకుంటు న్నారని విమర్శించారు. నా గురించి మా ట్లాడే అర్హత మీకెక్కడిదని ప్రశ్నించారు. కన్సల్టెంట్ డీటెయిల్స్ ఇచ్చే వరకు అంచనాలు చెప్పలేమని స్పష్టం చేశారు.మంచిరేవుల దగ్గర ఉన్న పురాతన శివాలయాన్ని అభివృ ద్ధి చేయబోతున్నామని, మూసీ పరివాహకంలో గౌలిగూడ దగ్గర గురుద్వార, మసీదు, ఉప్పల్ దగ్గర మెదక్ చర్చి వంటి చర్చిని నిర్మించి మత సామరస్యాన్ని చాటబోతున్నామని వెల్లడించారు. గాంధీ సరోవర్ నిర్మా ణానికి రక్షణ శాఖ భూములు ఇవ్వడానికి కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ సూచనప్రాయంగా అంగీకరించారని తెలిపారు. తెలం గాణను అభివృద్ధి చేసేందుకు కేంద్రంతో సయోధ్య పెట్టుకుంటే దానిపై రకరకాలుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.కేంద్రంతో సయోధ్య మీలా కేసుల గురించి కాదని, రాష్ట్ర అభివృద్ధి కోసమే ఆయన బీఆర్ఎస్‌ను ఉద్దేశించి అన్నారు. గ్రేటర్ హైదరా బాద్ పరిధిలోని ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో ఎలాంటి అభివృద్ధి కావాలో చెప్పా లని సీఎం సూచించారు. పేదలకు మంచి ఇండ్లు కట్టించి వారికి మెరుగైన వసతులు కల్పిద్దామని, హైదరాబాద్‌ను ప్రపం చస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనేదే మా సం కల్పమని స్పష్టం చేశారు. మేం మంచి పని చేయాలనుకుంటున్నామని, మీ సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు. డీపీఆర్ సిద్ధమయ్యాక ఎమ్మెల్యేలందరికీ సీఎం ఛాంబ ర్‌లో పవర్ పా యింట్ ప్రెజెంటేషన్ ఇచ్చి సలహాలు తీసుకుంటామని తెలిపారు. మూసీ పునరుజ్జీవం ప్రభుత్వ బాధ్యతమూసీ మురికి శుభ్రం చేసే బాధ్యత ప్ర భుత్వంపై ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళనకు ఎం త కాలం పడుతుందో చెప్పాలని కోరారు. మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... మూసీ పునరుజ్జీవం ప్రజల జీవితాలతో ముడిపడి ఉందని, అందుకే వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎంఐఎం సభా పక్ష నేత అక్బరుద్దీన్ మాట్లాడుతూ... మూసీ ప్రాజె క్టును ఎక్కడ ప్రారంభించి, ఎక్కడ ముగిస్తారని ప్రశ్నించారు. 18 నెలల సమయం పడుతుందంటున్నారని, అది ఎప్పటి నుంచి ఎప్పటి వరకో చెప్పాలన్నారు. గోదావరి నీటిని ఎలా తీసుకొస్తారో వివరించాలన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇప్పటి వర కు రెండేళ్లు ఏం చేశారు.. మూడేళ్లు ఏం చేస్తా రో చెప్పాలన్నారు. హైదరాబాద్‌లోని నాలాలు అభివృద్ధి చేయ కుండా మూసీ పునరుద్ధరణ చేసినా ప్రయోజనం ఉండదన్నారు.బీజేపీ ఎమ్మెల్యే మా ట్లాడుతూ... మూసీ ప్ర క్షాళన పేరిట మూసీ ప్రాంతమంతా అభివృద్ధి చేస్తారా, కంపెనీలు వ్యాపారం చేసే ప్రాంతం మాత్రమే అభివృద్ధి చేస్తారా అని ప్రశ్నించారు. మూసీపై చర్చ ముగిసిన తర్వాత యూరియాపై చర్చించాలని కేటీఆర్ కోరినా వాయిదా తీర్మా నాన్ని, సోయాబీన్‌పై పాల్వాయి హరీశ్ కోరి నా వాయిదా తీర్మానాన్ని, కూనంనేని సాంబశివరావు ఆర్టీసీపై కోరినా వాయిదా తీర్మానాలను స్పీకర్ తిరస్కరించారు. మూసీ కాలుష్యంతో నల్లగొండకు శిక్ష..హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ద్వారా వచ్చే మురికి, కలుషితాల నుంచి జంతువుల కళేబరాల వరకు మూసీలో కలుస్తున్నాయని, మూసీ కాలుష్యం కారణంగా నల్లగొండ జిల్లా ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ పరీవాహక ప్రాంత మహిళలు గర్భం దాల్చలేకపోతున్నారని వైద్యులు చెబుతున్న పరిస్థితి దాపురించిందన్నారు. ప్రపంచ నగరాలు అభివృద్ధి చెందుతున్న విధానాలను చూశాక మూసీలో శు ద్ధమైన నీరు ప్రవహించాల్సిందేనని ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించామని తెలిపారు.కన్సల్టెన్సీలను అపాయింట్ చేసుకుని మూసీ ప్రక్షాళనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పినట్టు పేర్కొన్నారు. ఉస్మాన్‌సాగర్ నుంచి బాపూ ఘాట్ వరకు 9 కి.మీ, హిమాయత్‌సాగర్ నుంచి బాపూ ఘాట్ వరకు 11.5 కి.మీ కాగా మొత్తం 21 కి.మీ అవుతుందని, బాపూ ఘాట్ వద్ద గాంధీ సరోవర్ రెండు నదులు కలిసే చోట వీ షేప్‌లో అభివృద్ధి జరుగుతోందన్నారు. గండిపేట పై నుంచి వికారాబాద్ వరకు ఇంకా ప్రణాళికలు సిద్ధం కాలేదన్నారు.రూ. 7 వేల కోట్లతో గోదావరి జలాలను తరలించి మూసీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనుకుంటున్నామని తెలిపారు. 20 టీఎంసీల్లో 15 టీఎంసీలు తాగు నీటి అవసరాలకు, 5 టీఎంసీలు మూసీలో నిరంతరం వెల్లడించారు. రాబోయే రెండేళ్లలో గోదావరి జలాలను తరలిస్తామని స్పష్టం చేశారు. రెండు నదుల సంగమంగా బాపూ ఘాట్ వద్ద గాంధీ సరోవర్‌ను అభివృద్ధి చేయబోతున్నామని, మార్చి 31 లోగా అంచనాలు సిద్ధం చేసి టెండర్లు వేసి అభివృద్ధి చేయాలనుకుంటున్నామని వివరించారు.దీని కోసం ఏడీబీ రూ. 4.1 వేల కోట్లు రుణం ఇచ్చేందుకు అంగీకరించిందని, గాంధీ సరోవర్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కూడా అనుమతించిందని తెలిపారు. సంక్రాంతి వరకు మొదటి దశ పనులపై స్పష్టత వస్తుందన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని భావిస్తున్నామని చెప్పారు. నార్సింగి వద్ద, బాపూఘాట్, ఛార్మినార్, చాదర్‌ఘాట్ దాటిన తర్వాత, నాగోల్ జంక్షన్ల వద్ద ట్రంపెట్లను ఏర్పాటు చేస్తామన్నారు. ఓల్డ్ సిటీని మేం ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదని, ఓల్డ్ సిటీ అంటే ఒరిజినల్ సిటీ అని, ప్రపంచంలోనే గొప్ప నగరంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. అందులో భాగంగానే గౌలిగూడ వద్ద వదిలేసిన మెట్రోను చాంద్రాయణగుట్ట వరకు పొడగిస్తున్నామని తెలిపారు.

# భూ వివాదాలు లేకుండా పట్టాదారు పాస్ పుస్తకాలు

మొదటి పేజీ తరువాయి

పుస్తకాల పంపిణీ సక్రమంగా జరిగేలా చూడండి : సిఎస్‌రాష్ట్రంలో రెవెన్యూ సంబంధిత సమస్యలను వీలైనంత వరకు తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వం రీసర్వే పూర్తయిన గ్రామాల్లో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం సక్రమంగా జరిగేలా చూడాలని సిఎస్ కె విజయానంద్.. జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రైల్వే అండర్ బ్రిడ్జిలు, రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, రైల్వేలకు సంబంధించి పెండింగ్ భూ సేకరణ కేసులకు సంబంధించిన అంశాలు, పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ, ప్రజల సంతృప్తి, డాక్యుమెంట్ల అప్‌లోడ్ అంశాలపై శుక్రవారం సచివాలయం నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి సాయిప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా రీసర్వే పూర్తయిన గ్రామాల్లో పాస్‌పుస్తకాలను పంపిణీ చేసేందుకు 23 లక్షలు ముద్రించి పంపిణీ ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. రైతుల వద్దనున్న పాత పాస్‌పుస్తకాలను తీసుకుని వాటి స్థానంలో కొత్తవి పంపిణీ చేయడంతోపాటు పాత పుస్తకాలను మనుగడలో లేకుండా చేయాలని ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎమ్‌టి కృష్ణబాబు మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా రైల్వే లెవెల్ క్రాసింగ్‌లను తొలగించి వాటి స్థానంలో రైల్వే ఓవర్ బ్రిడ్జిలు లేదా రైల్వే అండర్ బ్రిడ్జిలను నిర్మించాలని ప్రధాని నిర్ణయించారని తెలిపారు. రాష్ట్రంలో ఇంకా 766 రైల్వే లెవెల్ క్రాసింగ్స్ ఉండగా, వాటిలో ఆర్‌అండ్‌బి రహదారులపై 329, పంచాయతీరాజ్ రోడ్లు వెంబడి 319 ఉండగా మిగతావి ఇతర రహదారులపై ఉన్నాయన్నారు. ఇప్పటికే 363 ఆర్‌ఓబి, ఆర్‌యుబిలు మంజూరు కాగా, మరో 403 మంజూరు కావాల్సి ఉందన్నారు.

# గాలి ఇంటిముందు గన్ ఫైర్

మొదటి పేజీ తరువాయి

భగ్గుమన్నాయి. గంగావతి ఎమ్మెల్యే, బీజేపీ నేత గాలి జనార్దన్‌రెడ్డి నివాసం వద్ద తెల్లవారుజామున రెండువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఉద్రిక్తత కాల్పుల వరకు దారితీయడం స్థానికంగా కలకలం రేపింది. ఈ హింసాత్మక ఘటనలో రాజశేఖర్ అనే కాంగ్రెస్ కార్యకర్త బుల్లెట్ గాయంతో అక్కడికక్కడే మరణించాడు. గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి, బళ్లారి ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి వర్గాల మధ్య చోటుచేసుకున్న ఈ వివాదం రక్తపాతానికి దారితీసింది. మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నేపథ్యంలో బ్యానర్లు కట్టే విషయంలో ఈ వివాదం మొదలై హింసాత్మకంగా ముగిసింది.గాలి జనార్దన్‌రెడ్డి ఇంటి ముందు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడాన్ని ఆయన అనుచరులు అడ్డుకోగా, ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. అది కాస్తా ముదిరి రాళ్లు, బీరు సీసాలతో పరస్పర దాడుల వరకు వెళ్లింది. సరిగ్గా అదే సమయంలో గాలి జనార్దన్‌రెడ్డి గంగావతి నుంచి తన నివాసానికి చేరుకున్నారు. ఆయన కారు ఇంటివద్దకు చేరుకోగానే పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. సతీష్‌రెడ్డి అనే వ్యక్తి గాలి జనార్దన్‌రెడ్డి గన్‌మెన్ నుంచి తుపాకీ లాక్కుని కాల్పులకు దిగాడు. ఈ క్రమంలోనే రాజశేఖర్ అనే యువకుడికి బుల్లెట్లు తగిలి ప్రాణాలు కోల్పోయాడు. కాల్పుల్లో మరికొందరు గాయపడ్డారు. స్థానికులు క్షతగాత్రులను వెంటనే ఓ ఆసుపత్రికి తరలించారు.తనపై నేరుగా హత్యాయత్నం జరిగిందని గాలి జనార్దన్‌రెడ్డి ఆరోపించారు. ఘటనా స్థలంలో దొరికిన ఖాళీ బుల్లెట్ కేసింగ్‌ను ఆయన స్వయంగా మీడియాకు చూపించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితులను అదుపులోకి తెచ్చేందుకు బాష్ప వాయువును కూడా ప్రయోగించాల్సి వచ్చింది. బళ్లారి ఎస్పీ, ఐజీపీ పరిస్థితులను సమీక్షించారు. కాల్పుల ఘటనపై గాలి జనార్దన్‌రెడ్డితో పాటు మాజీ మంత్రి శ్రీరాములుపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఎమ్మెల్యే భరత్ రెడ్డి అనుచరుడి ఫిర్యాదు మేరకు మరో 11 మందిపై కూడా బ్రూస్‌పేట పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు

## ఈవీఎంలపై ప్రజలకు

# అపారమైన నమ్మకం

మొదటి పేజీ తరువాయి

సర్వే చేపట్టింది. సర్వేలో మొత్తం 5,100 మంది పాల్గొనగా, వీరిలో 83.61 శాతం మంది ఈవీఎంలపై తమకు పూర్తి విశ్వాసం, నమ్మకం ఉందని స్పష్టంగా వెల్లడించడం విశేషం. అత్యధికంగా కలబురగి నియోజవకర్గంలో 94.48 శాతం మంది ఈవీఎంలపై విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే మైసూరు నియోజకవర్గంలో 88.59 శాతం, బెల్గాం నియోజకవర్గంలో 85.33 శాతం మంది యంత్రాలను సమర్థించారు. రాష్ట్ర రాజధాని బెంగళూరులో 85 శాతం మంది ఈవీఎంలపై విశ్వాసం వ్యక్తం చేశారు.రాహుల్‌గాంధీపై విమర్శల వెల్లువసర్వే ఫలితాలు వెలువడిన వెంటనే ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని టార్గెట్ చేస్తూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) విమర్శలు గుప్పించారు. బీజేపీ దేశవ్యాప్తంగా ఈవీఎంల ట్యాంపరింగ్ చేస్తున్నదని గతంలో రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను గుర్తుచేస్తూ, తాజా సర్వే రాహుల్‌గాంధీకి చెంపదెబ్బ వంటిదని పేర్కొంటున్నారు. బీజేపీ నేత ఆర్.అశోక్ స్పందిస్తూ.. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, ఎన్నికల వ్యవస్థను నమ్మలేమని, ఈవీఎంలను విశ్వసించలేమని రాహుల్ గాంధీ లేనిపోని రాద్ధాంతం సృష్టించారని మండిపడ్డారు.తాజా సర్వేతో రాహుల్ చెబుతున్న కథలన్నీ అబద్ధాలని ప్రజలే తేల్చేశారని పేర్కొన్నారు. సర్వేపై కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే స్పందిస్తూ.. ఈ సర్వేను కర్ణాటక ప్రభుత్వం నిర్వహించలేదని, కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో జరిగిందని ఆయన స్పష్టం చేశారు. కేవలం ఒక ప్రభుత్వ సంస్థ దీనిని ప్రచురించిందని ఆయన తెలిపారు. ఈవీఎంలపై సర్వేను గొప్పగా చెప్పుకొంటున్న బీజేపీ నేతలు.. రాష్ట్రంలోని అలంద్ నియోజకవర్గంలో జరిగిన 'ఓట్ చోరీ'పై ఎందుకు మాట్లాడటం లేదని ఆయన ప్రశ్నించారు.

## ఇండోర్‌లో నీరు కాదు.. విషం సరఫరా అవుతోంది!

భోపాల్, జనవరి 2 తరంగాలు:

మధ్యప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వం ఇండోర్ నగరవాసులకు సరఫరా చేసేది మంచినీరు కాదని.. కాలకూట విషమని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. కలుషిత నీరు తాగి ఇండోర్‌లో పది మంది మృతిచెందడం, వందలాది మంది జబ్బుల బారిన పడిన ఘటనపై శుక్రవారం ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు. కలుషిత నీరు తాగి ఇప్పటికీ అటమంది వరకు ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతున్నారని పేర్కొన్నారు.మరణాలకు అక్కడి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ఇండోర్ మున్సిపల్ యంత్రాంగం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడాలని, నగరవాసులకు సురక్షిత నీరు

# నాటి చట్టం.. ఓ నిశ్శబ్ద విప్లవం

మొదటి పేజీ తరువాయి

చేపడుతున్నాయి.దీనిలో భాగంగానే యాజమాన్యం పదో తరగతి విద్యార్హత కలిగిన మహిళా సభ్యులను 'పాల మిత్రలు'గా నియమిస్తున్నది. వీరు గ్రామస్థాయిలో పాల నాణ్యతను పరీక్షిస్తున్నారు. అందుకు పాలమిత్రలకు టీజీడీడీసీఎఫ్ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నది. అక్కడ శిక్షణ పొందిన వారు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో పాలు సేకరిస్తున్నారు. ఒక్కో గ్రూప్ సభ్యురాలు రోజుకు సగటున 100 లీటర్ల పాలను సేకరిరించి వారు స్థిరమైన ఆదాయాన్ని పొందుతున్నారు. బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ల నిర్వహణ బాధ్యతలను మండల మహిళా సమాఖ్యలు చేపడతాయి.ప్రభుత్వ సహాయ సహకారాలు..ఈ ప్రాజెక్టును విజయవంతం చేసేందుకు రాష్ట్రప్రభుత్వం పటిష్టమైన ఆర్థిక, సాంకేతిక సహాయ సహకారాలు అందిస్తున్నది. గ్రామీణ స్థాయిలో పాల సేకరణకు అవసరమైన సౌకర్యాల కోసం శ్రీనిధి ద్వారా రుణాలు అందజేస్తున్నది. అలాగే బ్యాంకింగ్ సేవలను సులభతరం చేసేందుకు నాబార్డ్ సహకారంతో మైక్రో ఏటీఎంలను కూడా ఏర్పాటు చేస్తున్నది. పాల సేకరణ, నిర్వహణ ఖర్చులకు గాను లీటరుకు రూ.2 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తుంది. మహిళా సంఘాల సభ్యులు ఈ నిధులను రవాణా, సిబ్బంది వేతనాలు, విద్యుత్ బిల్లులు, మరమ్మతుల కోసం వినియోగిస్తున్నారు.నిర్దేశిత లక్ష్యాలు..పాల విక్రయాల పరంగాప్రభుత్వం భారీ లక్ష్యాలను నిర్దేశించుకున్నది. దీనిలోభాగం గా రాష్ట్రవ్యాప్తంగా వెయ్యి విజయ డెయిరీ పార్లర్లను ఏర్పాటు చేయాలని లక్ష్యాన్ని పెట్టుకున్నది. జూన్ 2025 నుంచి ఇప్పటివరకు 375 పార్లర్లు అందుబాటులోకి వచ్చాయి. గడచిన మూడు నెలల్లోనే మరో 45 కొత్త పార్లర్లను మంజూరయ్యాయి. ప్రజల రద్దీ ఎ క్కువగా ఉండే బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఆసుపత్రులు, పాఠశాలలు, మున్సిపల్ పార్కుల వద్ద పార్లర్లు అందుబాటులోకి వస్తున్నాయి.కేంద్రాల ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన పాలతోపాటు పాల ఉత్పత్తులు తక్కువ ధరకే అం దుబాటులోకి వస్తున్నాయి. ఉత్పత్తుల విక్రయంపై 10 నుంచి 20 శాతం వరకు లాభం పొందే అవకాశం ఉంది. రోజుకు సుమారు 100 లీటర్ల పాలు, ఇతర ఉత్పత్తుల అమ్మకం జరిగితే, నెలకు రూ.15,000 నికర ఆదాయం లభిస్తుందని అంచనా. పార్లర్లను సమర్థంగా పర్యవేక్షించేందుకు టీజీడీడీసీఎఫ్ వరంగల్, ఖమ్మం, నిజామాబాద్ వంటి కీలక ప్రాంతాల్లో ప్రాంతీయ కార్యాలయాలను కూడా ఏర్పాటు చేయనున్నది.

# ఏడీబీ నిధులు 4,100 కోట్లు

మొదటి పేజీ తరువాయి

బృహత్ ప్రణాళికను రూపొందించడానికి మెసర్స్ మీన్ హార్ట్ సింగపూర్ ప్రైవేటు లిమిటెడ్ (లీడ్ మెంబర్), మెసర్స్ కుష్మన్ అండ్ వేక్ ఫీల్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, మెసర్స్ ఆర్ఏఓఎస్ డిజైన్ స్టూడియో ప్రైవేటు లిమిటెడ్‌తో కూడిన కన్సార్టియంను ఎంఆర్‌డీసీఎల్ నియమించుకున్నదని తెలిపారు. ఉస్మాన్‌సాగర్ నుంచి గౌరెల్లి వరకు, హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు కన్సార్టియం అధ్యయనం, ప్రణాళిక, విశ్లేషణ, డిజైన్ తయారు చేసి 18 నెలలలోపు డీపీఆర్లను సమర్పిస్తుందని వెల్లడించారు.బ్లూ మాస్టర్ ప్లాన్, గ్రీన్ మాస్టర్ ప్లాన్, లాండ్ యూజ్ మాస్టర్ ప్లాన్, మార్క్ వ్యూ ప్రాజెక్టులు, మౌలిక సదుపాయల మా స్టర్ ప్లాన్, ఆర్థిక మాస్టర్ ప్లాన్‌ల డీపీఆర్‌ల తయారీ పురోగతిలో ఉందని పేర్కొన్నారు. మూసీ, ఈసా జలాల సంగమ ప్రదేశంలో మహాత్మాగాంధీ బోధనా తత్వాన్ని కొనసాగేలా చూసేందుకు అంకితమైన ప్రపంచ స్థా యి అనుభవ కేంద్రమైన గాంధీ సరోవర్‌ను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించినట్టు చెప్పారు. ప్రస్తుతం కాన్సెప్చువల్ ప్లాన్ పూర్తయిందని, దీని కోసం రక్షణ శాఖ భూ ములను సేకరించవలసి ఉంటుందన్నారు. భూముల బదిలీకి ప్రతిపాదనలను కూడా ర క్షణ శాఖ అధికారులకు సమర్పించామన్నారు.ఐదు జోన్లుగా..ప్రాజెక్టును 5 జోన్లుగా విభజించామని, మొదటి దశలోని 55 కి.మీ.లకు గానూ 21 కి.మీల (ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నుంచి బాపూఘాట్) వరకు గల జోన్--1 రీచ్‌ను ఎంఆర్‌డీసీఎల్ చేపడుతుందని, దీ నికి గానూ ఆసియా అభివృద్ధి బ్యాంక్ నిధు లు ఇవ్వడానికి అంగీకరించిందని తెలిపారు. మూసీ నదిలోని శుద్ధి చేసిన నీటిని విడుదల చేసే నిమిత్తం రూ.3,188 కోట్ల కోసం ఎన్ఆర్‌సీపీ (జాతీయ నది పరిక్షణ ప్రణాళిక) కింద నిధులను ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వ జల్ శక్తి మంత్రిత్వశాఖను తెలంగాణ ప్రభు త్వం కోరిందని, ప్రాథమిక ప్రాజెక్టు నివేదిక (పీపీఆర్)ను సమర్పించామని, కేంద్ర ప్రభు త్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే డీపీఆర్‌ను తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని వెల్లడించారు.హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ నుంచి బాపూఘాట్ వరకు నదీ సరిహద్దులను గుర్తించే పని పురోగతిలో ఉందని, సమగ్ర బృహత్ ప్రణాళికలో భాగంగా, పర్యాటకులకు సౌకర్యాల తో పాటు నది వెంబడి పర్యాటక ఆకర్షణ, వినోద ప్రదేశాల్లో బ్లూ, గ్రీన్ మాస్టర్ ప్లాన్ల ను యోచిస్తున్నట్టు వివరించారు. 2.5 టీఎంసీలు రిజర్వ్..మూసీ నదిని శుభ్రపరచడానికి నివేదిక పురోగతిలో ఉందని, తదుపరి ఎస్‌టీపీలు, మురుగునీటి నిరోధం, మళ్లింపు నిర్మాణాలు, ట్రంక్ మురుగు కాలువలు బృహత్ ప్రణాళిక ప్రతిపాదనలో భాగంగా ఉన్నాయని తెలిపారు. హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ నీటిని హిమాయత్ సాగర్, ఉస్మాన్‌సాగర్‌లోకి పంప్ చేయడాన్ని చేపట్టిందని, మూసీ నదిలోకి ఎప్పటికప్పుడు విడుదల చేయడానికి 2.5 టీఎంసీలను రిజర్వ్ చేసినట్టు పేర్కొ న్నారు. మీరాలం చెరువుపై వంతెన నిర్మాణాన్ని మెసర్స్ కేఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ లిమిటె డ్‌ను అప్పగించామని చెప్పారు.మూసీ పునరుజ్జీవంపై కొంతమందికి ఇబ్బంది అయినా ప్రజల అవసరాలను తీర్చే ఉద్దేశంతో ప్రాజెక్టు చేపడుతున్నామని స్పష్టం చేశారు. డీపీఆర్ లేకుండానే గతంలో కొన్ని ప్రాజెక్టులను చేపట్టారని, కానీ తాము శాస్త్రీయ పద్ధతిలో ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. జోన్-1 డీపీఆర్ వచ్చే యివారాల్లో పూర్తి అవుతుందని వెల్లడించారు. ఫిబ్రవరి-మార్చిలో పనుల కూడా ప్రారంభించాలని ఆశిస్తున్నామని తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించిన జోన్- 1 పనులను రెండేళ్లలో పూర్తి చేస్తామని చెప్పారు.

## వివాదాస్పద రాతి చిత్రాలపై
# ప్రభుత్వం పునఃపరిశీలన చేయాలి

**రమణాల లక్ష్మయ్య**

ములుగు **జనవరి 2 తరంగాలు:**

మేడారంలోని స్వాగత ద్వారాలు, గద్దెల చుట్టూ ఏర్పాటు చేసిన స్తంభాలపై ఉన్న రాతి చిత్రాలను ప్రభుత్వం వెంటనే పునఃపరిశీలన చేయాలని తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య డిమాండ్ చేశారు. మేడారం జాతర పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆదివాసీలు ప్రక ృతి ఆరాధకులుగా ప్రత్యేకమైన జీవన విధానం, సంస్క ృతి, సంప్రదాయాలతో జీవిస్తారని గుర్తుచేశారు. అటువంటి ఆదివాసి జీవన విధానానికి భిన్నంగా కొన్ని చిహ్నాలు, గుర్తులను రుద్దే ప్రయత్నం చేయడం సరైన పద్ధతి కాదన్నారు.మేడారం ప్రధాన స్వాగత ద్వారంపై ఏర్పాటు చేసిన స్వస్తిక్ గుర్తు, పగిడిద్దరాజు గద్దెల వద్ద ఉన్న శంఖు, చక్రాలు, తిరునామాల వంటి రాతి చిత్రాలు ఆదివాసి సంస్కృతిలో లేవని ఆయన స్పష్టం చేశారు. ఈ విధమైన చిహ్నాలను ఏర్పాటు చేయడం ద్వారా ఆదివాసి చరిత్రను రాబోయే తరాలకు తప్పుగా తెలియజేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మేడారం అనేది ఆదివాసి విశ్వాసాలకు, సంప్రదాయాలకు ప్రతీక అని, అక్కడ ఏర్పాటు చేసే ప్రతి నిర్మాణం కూడా వారి సంస్క ృతి ప్రతిబింబించేలా ఉండాలని అన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఈ రాతి చిత్రాల అంశంపై సమగ్రంగా పునఃపరిశీలన చేయాలని, ఆదివాసి సంస్క ృతి, సంప్రదాయాలను పరిరక్షించే దిశగా చర్యలు తీసుకోవాలని రమణాల లక్ష్మయ్య కోరారు. కోయ తెగ సాంస్క ృతిక సంప్రదాయాల్లో పెద్దమనుషులు, పడిగెలు కుట్టే కళాకారులు,



కోయ పురాణాలు చెప్పే కళాకారులకు ప్రత్యేక స్థానం ఉంటుందని తెలిపారు. అలాంటి వారి అభిప్రాయాలు తీసుకోకుండా, వారిని భాగస్వామ్యం చేయకుండా నిర్మాణాలు చేపట్టడం వల్ల భవిష్యత్తులో మరిన్ని వివాదాలు తలెత్తే అవకాశం ఉందన్నారు.ఈ సాంస్కృతిక వ్యవస్థలో ఆదివాసి కళాకారులు, పెద్దలను భాగస్వాములుగా చేసుకుని, వారి సూచనలతోనే మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. మేడారం జాతర ప్రపంచ ప్రసిద్ధి చెందిన పండుగ కావడంతో, అక్కడ జరిగే ప్రతి పనిలోనూ ఆదివాసి ఆత్మగౌరవం, సంస్క ృతి ప్రతిఫలించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి రాజకీయ జేఏసీ చైర్మన్ వాసం రామక ృష?, గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ, తుడుం దెబ్బ జాతీయ కో కన్వీనర్ పొడెం రత్నం, యాసం రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాక శ్రావణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు వట్టం కన్నయ్య, పూనెం శ్రీను, పాయం జానకి రమణ, మడకం చిట్టిబాబు, వట్టం జనార్ధన్, ములుగు, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దళిత నేత కుటుంబానికి సంఘీభావం

**-బిర్రు సుదర్శన్ తండ్రి మృతిపై పరామర్శించిన ఎస్సీ హక్కుల నేతలు**

వర్ధన్నపేట ప్రతినిది,జనవరి 02,తరంగాలు:వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో దళిత సంఘంలో క్రియాశీలకంగా పనిచేసిన బిర్ర సుదర్శన్ తండ్రి ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు చిన్నపెల్లి కొమురయ్య పరామర్శించారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల పరిరక్షణ సంఘం రాష్ట్ర కార్యదర్శి తాటికల ఎల్లయ్య, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత మల్లేష్, రాయపర్తి మండల అధ్యక్షులు దళితరత్న పోలేపాక బిక్షపతి, మండల జిల్లా నాయకులు బిర్రు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.మృతుని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన నేతలు,




కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దళిత ఉద్యమానికి సుదర్శన్ చేసిన సేవలను ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

# నల్లబెల్లి సర్పంచ్ అనిత-శ్రీకాంత్‌కు ఘన సన్మానం

**గ్రామాభివృద్ధిలో అవార్డులు సాధించాలి-ఎమ్‌జెఎఫ్ జిల్లా అధ్యక్షులు పసునూరి మురళి**

వర్ధన్నపేట ప్రతినిధి,జనవరి 2, తరంగాలు:వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామ సర్పంచ్‌గా ఘన విజయం సాధించిన జక్కి అనితశ్రీకాంత్‌లకు గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘన సన్మానం జరిగింది. ఎమ్‌జెఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు పసునూరి మురళి, దళితరత్న ఐత మల్లేష్‌లు షాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందరరేగా పసునూరి మురళి మాట్లాడుతూ,అతి చిన్న వయసులోనే గ్రామ ప్రజల అపార విశ్వాసంతో ప్రత్యర్థులకు ఊహించని స్థాయిలో అఖండ విజయం సాధించడం అభినందనీయమన్నారు. ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నల్లబెల్లి గ్రామాన్ని మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది, గ్రామాభివ ృద్ధిలో రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులు కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు.గ్రామ సౌందర్యం, మౌలిక వసతులు, పారిశుధ్యం, సంక్షేమ కార్యక్రమాల్లో నల్లబెల్లి ప్రత్యేక గుర్తింపు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దళితరత్న ఐత మల్లేష్, దళితరత్న పోలేపాక బిక్షపతి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# పాత నేరస్థుల కదలికలపై నిఘా పెట్టండి

**వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్**



వరంగల్ ప్రతినిధి, జనవరి 02,తరంగాలు :

గతంలో చోరీలకు పాల్పడిన అంతర్ రాష్ట్ర దొంగలపై నిఘా పెట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సిసిఎస్ పోలీసులకు పిలుపునిచ్చారు.వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సిటీ క్రైమ్ స్టేషన్ ను శుక్రవారం తనిఖీ చేశారు. తనిఖీల కోసం సిసి ఎస్ కు చేరుకున్న సిపికి అధికారులు పుష్పగుచ్చాలను అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీలించిన అనంతరం సీపీ పాత నేరస్తుల ఫోటోలను పరిశీంచి, స్టేషన్ రికార్డులను పరిశీలించి, చోరీల నివారణకు తీసుకుంటున్న చర్యలను సీపీ సంబంధిత స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు, చోరీల నియంత్రణ కోసం చేపట్టాల్సిన ముందస్తు చర్యలను అధికారులు సూచించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ చోరీ కేసుల్లో జైలు కి వెళ్లి తిరిగి విడుదలయిన నిందితుల సమాచారం సేకరించాలని, ఇతర రాష్ట్రాల్లో చోరీ కేసుల్లో పట్టుబడిన నిందితుల వివరాలను అందుబాటులో వుంచుకోవాలని సీపీ తెలియజేసారు.ఈ తనిఖీల్లో క్రైమ్స్ అదనపు డీసీపీ బాలస్వామి, ఏసీపీ సదయ్య, సిసిఎస్ ఇన్స్ స్పెక్టర్లు రాఘవేందర్, రామక ృష? తదితరులు ఉన్నారు

# విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్హనుమకొండ ప్రతినిధి, జనవరి 02,తరంగాలు : విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం జయగిరి రోడ్డు లో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల(కాజీపేట )ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వివిధ తరగతి గదులను సందర్శించి విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. పదో తరగతి విద్యార్థినులను సైన్స్ పాఠ్యాంశానికి సంబంధించి బోర్డుపై రాయించారు. పాఠ్యాంశాలకు సంబంధించిన పలు ప్రశ్నలను విద్యార్థినులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయినులతో తరగతుల నిర్వహణ, చదువుల్లో విద్యార్థినుల ప్రగతి, పాఠ్యాంశాలకు సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులు వంద శాతం ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థినులకు సులభంగా అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాల బోధన సాగాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ కిరణ్ కుమార్, ఎం జె పి ఆర్ సి ఓ రాజ్ కుమార్, ప్రిన్సిపల్ ప్రఫుల్ల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వికసిత్ భారత్ శిక్ష అధిష్టానం బిల్లు

**2025ను ఉపసంహరించుకోవాలిఏఐఎఫ్ డిఎస్ వరంగల్ జిల్లా కమిటీ**

వరంగల్ ప్రతినిధి, జనవరి 02,తరంగాలు : అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు కార్పొరేట్ రంగాలకు వత్తాసు పలుకుతూ వికసత్ భారత్ శిక్ష అధిష్టానం బిల్లు 2025ను ప్రవేశపెట్టాలని చూస్తున్నదని, ఆ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏ ఐ ఎఫ్ డి ఎస్ ( అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ) వరంగల్ జిల్లా కమిటీ పక్షాన డిమాండ్ చేయడం జరిగింది.శుక్రవారం వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జి ఓంకార్ భవన్ లో ఏ ఐ ఎఫ్ డి ఎస్ జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఐఎఫ్డిఎస్ జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తామని వికసిత్తు భారత్ శిక్ష అధిష్టానం బిల్లు - 2025ను తీసుకువచ్చి విద్యా వ్యవస్థను ప్రైవేట్ కార్పొరేట్ రంగాలకు దారాదత్తం చేసే విధంగా కుట్రలు పండుతుందని మండిపడ్డారు.ఈ బిల్లును ప్రవేశపెట్టడం వలన పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మారుతుందని అన్నారు. కావున ఈ బిల్లు పేద




విద్యార్థులకు విద్యను అందజేయవద్దనే దుర్మార్గమైన ఈ వికసిత్తుభారత్ శిక్ష అధిష్టానం బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని అన్నారు. లేనియెడల ఏ ఐ ఎఫ్ డి ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ డి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గూడా సాయిరాం, జిల్లా మహేష్, జిల్లా సహాయ కార్యదర్శులు మార్తా నాగరాజు, రాకేష్, విష్ణు జిల్లా కమిటీ సభ్యులు చరణ్, విగ్నేష్, వినయ్ కుమార్, అరుణ్,తదితరులు పాల్గొన్నారు

# యువత గాంధీ ఆశయాలను మార్గదర్శకంగా తీసుకోవాలి

**గాంధీజీ 78వ వర్ధంతి సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ,గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ -ప్రత్యేక కార్యక్రమం**



నల్లగొండ అర్సీ, జనవరి 2, తరంగాలు: జాతిపిత మహాత్మా గాంధీజీ 78వ వర్ధంతిని పురస్కరించుకొని, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మరియు గాంధీ జ్ఞానం ప్రతిష్ట ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమం జనవరి 30న నల్గొండ పట్టణంలోని ఎన్.జీ. కాలేజీ గ్రౌండ్స్లో జరుగనుంది. ఈ సందరరేగా గాంధీజీ విగ్రహాల ప్రదర్శనతో పాటు, ఆయన జీవిత సిద్ధాంతాలు, ఆశయాలు, విలువలను ప్రజలకు చేరువ చేస్తూ ం అవి మన దైనందిన జీవితంలో ఆచరణలోకి రావడానికి చైతన్యం కలిగించడం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు.శు క్రవారం నల్గొండ పట్టణంలోని డైన్ ఇన్ రెస్టారెంట్ పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందరరేలో నిర్వాహకులు మాట్లాడుతూ అహింస, సత్యం, స్వదేశీ, నైతిక విలువలు వంటి గాంధీజీ బోధనలు నేటి సమాజానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. యువతకు ఆయన ఆలోచనలు మార్గదర్శకంగా నిలవాలని, ప్రతి ఒక్కరూ గాంధీజీ సిద్ధాంతాలను తమ జీవన విధానంలో అమలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో



ప్రజలు, విద్యార్థులు, యువత పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు,ప్రత్రికా సమావేశంలో చీఫ్ అడ్వైసర్ శ్రీ %వీఎ% గోనా రెడ్డి గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కో-చైర్మన్ యానాలా ప్రభాకర్ రెడ్డి , నీరుడు దయాకర్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రోగ్రామ్ కన్వీనర్, %ఎ%. కరుణాకర్ రెడ్డి అడ్వైజర్, అలాగే సంస్థల ప్రతినిధులు పాముల అశోక్ ముదిరాజ్, బొమ్మ పాల గిరిబాబు,కె నాగమణి, జ్యోతి, టీ చిరంజీవిలు,మరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,అరుణ, శ్రీనివాస్ గౌడ్, మహమ్మద్ అజీజ్, రాధిక తదితరులు పాల్గొన్నారు

## రజాకార్లను ఎదిరించి
# పోరాడిన సమరయోధుడు

**మొగిలయ్య గౌడ్‌గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్**

వరంగల్ ప్రతినిధి, జనవరి 02,తరంగాలు : ఒకేసారి వంద మంది రజాకార్లను ఎదిరించి చంపిన ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు బత్తిని మొగిలయ్య గౌడ్ అని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. వరంగల్ పట్టణం లోని బత్తిని మొగిలయ్య గౌడ్ స్మారక భవనం లో శుక్రవారం107 వ జయంతి కార్యక్రమం జరిగింది. మొదట మొగిలయ్య గౌడ్ చిత్ర పటానికి అనంతుల రమేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం రమేష్ గౌడ్ మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల కుటుంబం నుంచి జన్మించి,నిజాం రజాకార్ల ఆగడాలు, అణచివేతలకు మొగిలయ్య గౌడ్ ఎదురొడ్డి పోరాడాన్నారు.ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం అలుపెరుగని పోరాటం చేసి తన ప్రాణాలను దేశానికి అర్పించిన వీరుడు మొగిలయ్య గౌడ్ అని పేర్కొన్నారు. జయంతి సందర్భంగావారి త్యాగభరిత జీవితం, వీరోచిత పోరాటాలను స్మరిస్తూ ఈ దేశ స్వాతంత్ర్యానికి వారు



చేసిన అపార సేవలకు హృదయపూర్వకంగా ఘన ని ఎ ా ళ ు ం ల ు అర్పించాలన్నారు.అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి వెలిగించినమహనీయుడు బత్తిని మొగిలయ్య గౌడ్ పోరాట స్ఫూర్తి తరతరాలకు ఆదర్శంగా నిలవాలని రమేష్ గౌడ్ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో గుర్రం ప్రభాకర్ గౌడ్.గండు రాంబాబు గౌడ్, కక్కెర్ల శరత్ గౌడ్, సంపత్ గౌడ్, రాకేష్ గౌడ్, సురేష్ గౌడ్, సదానందం గౌడ్, సోమయ్య గౌడ్, సాంబయ్య గౌడ్, అభిరామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangala Daily News Paper
శనివారం 3 డిసెంబర్ 2025

# భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ చంద్రారెడ్డి అధ్యక్షతన సమీక్షా సమావేశం

వరంగల్ ప్రతినిధి, జనవరి 02,తరంగాలు : జనవరి మాసం చివర్లో జరగనున్న శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర లో భక్తులకు స్పెషలిస్ట్ డాక్టర్లతో వైద్య సేవలు అందించడానికి శుక్రవారం ఎంజీఎం హాస్పిటల్ వరంగల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్ లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిలు , జిల్లా ఆసుపత్రుల సమన్వయ కర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతరకు వచ్చే భక్తులకు వైద్య సేవలలో ఇబ్బందులు కలగకుండా, మెరుగైన నాణ్యతతో కూడిన వైద్య సేవలను ,స్పెషలిస్ట్ డాక్టర్లతో మెరుగైన వైద్య సేవలు అందించాలని నిర్ణయించడం జరిగింది. ములుగు జిల్లాకు దగ్గరగా ఉన్న ములుగు, నర్సంపేట, భూపాల్ పల్లి మెడికల్ కాలేజ్ మరియు అన్ని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో పనిచేస్తున్న స్పెషలిస్ట్ డాక్టర్లను జాతరలో వైద్య సేవల కొరకు డిప్యూటేషన్ ద్వారా తీసుకోవాలని నిర్ణయించడం జరిగింది. వీరితో పాటు అన్ని ఉమ్మడి జిల్లాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల పరిధిలో పనిచేస్తున్న వైద్యాధికారులను ,సూపర్వైజర్లను, స్టాఫ్ నర్స్ లను, ఆరోగ్య కార్యకర్తలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని, ఈసీజీ టెక్నీషియన్లను, ఎంఎన్ఓ ఎంజీఎం హాస్పిటల్ ,గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ములుగు, మరియు ఏటూనాగారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుండి తీసుకోవాలని నిర్ణయించడం జరిగింది. మేడారం జాతర యందు ఫస్ట్ రిఫరల్ సెంటర్ గా 50 బెడ్స్ తో ములుగు గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ నందు సెకండరీ లెవెల్ వైద్య సేవల కొరకు 20 బెడ్ల ప్రత్యేక వార్డును మరియు టేరిసరి వైద్య సేవలు ఎంజీఎం హాస్పిటల్ లో నిర్వహించాలని సమన్వయ కమిటీలో చర్చించారు. జాతరకు సరిపడా మానవ వనరులను, మందులను మరియు పరికరాలను సమకూర్చుకొని, మెడికల్ ఎడ్యుకేషన్ వైద్య విధాన పరిషత్ మరియు పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్లు సమన్వయంతో పనిచేసి వైద్య ఆరోగ్యశాఖను భక్తుల సేవలలో ముందు వరుసలలో నిలుపాలని సమన్వయ సమావేశం కోరింది. ఈ సమావేశంలో ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరిష్ చంద్ర రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ అప్పయ్య,డాక్టర్ గోపాల్ రావు, డాక్టర్ మధుసూదన్, డాక్టర్ రవి రాజ్, డాక్టర్ మల్లికార్జున్, జనగాం సూపర్నెంట్ డాక్టర్ గోపాలరావు, డాక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్ఓ కొత్తగూడెం డాక్టర్ జయలక్ష్మి, డాక్టర్ రామ్మూర్తి, డాక్టర్ నరేందర్ ,డాక్టర్ లక్ష్మీదేవి, డాక్టర్ మురళి, డాక్టర్ మధుకర్ యాదవ్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, డెమో అశోక్ రెడ్డి ,ప్రసాద్, సంపత్ ప్రభాకర్, అంజద్ అలీ, నాగరాజు సదానందం మతదితరులు పాల్గొన్నారు





# 5 లక్షల గుట్కా ప్యాకెట్లు పట్టివేత

హన్మకొండ ప్రతినిధి, జనవరి 02,తరంగాలు : హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిరాణా షాప్ లో 5 లక్షల విలువగల గుట్కా ప్యాకెట్లను శుక్రవారం పట్టుకొని షాప్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ తెలిపారు.టైలర్ స్ట్రీట్ లోని బాలాజీ కిరాణా షాప్ నడుపుతున్న పవన్ ఉపాధ్యాయ తన షాపు గోడౌన్ లో అక్రమంగా నిల్వ ఉంచిన 5 లక్షల విలువగల నిషేధిత పొగాకు ఉత్పత్తులను స్వాధీనపరచుకొని అతనిపై కేసు నమోదు చేసినట్టు సిఐ మచ్చ శివ కుమార్ తెలిపారు. నిషేధిత పొగాకు ఉత్పత్తులను పట్టుకున్న ఎస్ఐ సతీష్, క్రైమ్ పార్టీ రావుఫ్, అశోక్ లను సిఐ అభినందించారు.



## 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన వైద్యాధికారి డాక్టర్ అనురాధ



జనగామ ప్రతినిధి,02 జనవరి, తరంగాలు: ఎన్ హెచ్ ఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్ 2026 ను డాక్టర్ అనురాధ , డాక్టర్ రేవతి ఆధ్వర్యంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రమేష్ , యు.పి.హెచ్.సి స్టాఫ్ ఫార్మసీ ఆఫీసర్ స్వప్న ,నర్సింగ్ ఆఫీసర్ లావణ్య , హెల్త్ జ్యోతి అకౌంటెంట్ మమతా , ఏ.ఎన్.ఎం.లు మంగా, అనిత , మణెమ్మ , ఉపేంద్ర , రాజకుమారి ,ఏ.గణేష్ , నరేష్, కవిత మరియు తదితరులు పాల్గొన్నారు.

# దోచుకోవడం దాచుకోవడంలో కాంగ్రెస్

**- బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటే బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్**

హన్మకొండ ప్రతినిధి, జనవరి 02,తరంగాలు : దోచుకోవడం దాచుకోవడంలో రెండు పార్టీలు ఒక్కటే అని ఆనాడు టిఆర్ఎస్ పార్టీ దోచుకుని దాచుకుంటే ఈరోజు కాంగ్రెస్ పార్టీ కూడా అదే పని చేస్తుంది అని బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శించారు.శుక్రవారం హన్మకొండ హంటర్ రోడ్లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ యొక్క సమావేశంలో బీజేపీ హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు ఆర్.పి.జయంత్ లాల్, నర్మెట్ట శ్రీనివాస్ రావు గౌడ్, సంద్ర మధు, కేతిపల్లి సంపత్ రెడ్డి, కురిమిండ్ల సదానందం, అరణ్య రెడ్డి, మల్లికార్జున్, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ మాట్లాడుతు గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు రాష్ట్రంలో గెలుపొందిన సర్పంచ్లందరూ టిఆర్ఎస్ పార్టీ వారేనని అన్నారు ఇప్పుడు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్లందరూ కాంగ్రెస్ పార్టీ అని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు కానీ వాస్తవంగా గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నది శూన్యం అని తెలియజేశారు. గ్రామాల అభివృద్ధి కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులు మరియు ఫిఫ్టింత్ ఫైనాన్స్ కమిషన్ నిధుల ద్వార జరుగుతుంది అని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కమిషన్ల పై తప్పితే అభివృద్ధిపై ఎటువంటి ఆలోచన లేదు అని, కేవలం ప్రజల ముందు రేవంత్ రెడ్డి డ్రామాలు చేస్తున్నాడు అని... కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరు ఒక్కటే అని వీరిద్దరిని కలుపుతున్నది రాహుల్ గాంధీ అని, కాంగ్రెస్ పార్టీ అంటేనే కరప్షన్లు, కమిషన్లు, కాంట్రాక్టులు అని తెలియజేశారు.ఫోన్ ట్యాపింగ్ విచారణను సాగదీస్తు.. ఫార్ములా ఈ రేస్ విషయాన్ని మరుగున పడేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని, నాకు నవ్వు నీకు నేను అనే విధంగా కాంగ్రెస్, బీఆరెస్ వ్యవహరిస్తు, రాష్ట్ర అభివృద్ధి అనే పదాన్నే విస్మరించింది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్ర ఖజానా దోపిడీ చేసినవాళ్లను రెండేళ్ళుగా ఎందుకు అరెస్ట్ చేయలేదు అని అయన ప్రశ్నించారు. టిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ రెండు పార్టీల కపట నాటకాన్ని ప్రజల ముందు పెడతాం అని హెచ్చరించారు



# గ్రేటర్ వరంగల్ అభివృద్ధిపై సీఎం కు వినతి

**పలు కీలక అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి తో చర్చించిన ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు, మేయర్ సుధారాణి**

హైదరాబాద్, జనవరి 02,తరంగాలు : హైదరాబాద్ సెక్రటేరియట్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వరంగల్ నగర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి తో విస్తృతంగా చర్చించి వినతిపత్రాలు సమర్పించారు.గ్రేటర్ వరంగల్ డివిజన్ల పెంపు..ప్రస్తుతం ఉన్న 66 డివిజన్లను జనాభా, విస్తీర్ణం పెరుగుదల దృష్ట్యా పెంచాల్సిన అవసరం ఉందని వివరించారు. వరంగల్ నగరం రాష్ట్రంలో రెండవ అతిపెద్ద నగరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో పాలనా సౌలభ్యం కోసం డివిజన్ల సంఖ్య పెంపు అవసరమని స్పష్టం చేశారు.కాజీపేట బస్ స్టేషన్ భూ కేటాయింపు..కాజీపేట బస్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన భూ కేటాయింపు ప్రక్రియను రైల్వే శాఖ ద్వారా వేగవంతం చేయాలని కోరారు. ఇప్పటికే రైల్వే అధికారులు సర్వే పూర్తి చేసిన విషయాన్ని సీఎంకి వివరించి, తదుపరి చర్యలు త్వరగా చేపట్టేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.భద్రకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధి...భద్రకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధి పనులు, మాడ వీధుల నిర్మాణం జరుగుతున్న అంశాన్ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యమంత్రి కి వివరించారు. భద్రకాళి అమ్మవారి దర్శనానికి వరంగల్కు రావాలని ముఖ్యమంత్రి ని ఆహ్వానించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.



## జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఉప్పరపల్లి క్రీడాకారిని అనుకావ్యంజలి

వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 02,తరంగాలు : నవంబర్ 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు మేడ్చల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి సీనియర్ వాలీబాల్ మహిళల పోటీలలో వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సుర అనుకావ్యంజలి ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టు తరుపున పాల్గొని తన క్రీడా నైపుణ్యంతో వరంగల్ జట్టును ద్వితీయ స్థానంలో నిలుపుతు జాతీయ స్థాయి సీనియర్ వాలీబాల్ పోటీలకు ఎంపికయిందని వరంగల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కోశాధికారి, వాలీబాల్ కోచ్ జలగం రఘువీర్,ఉప్పరపెల్లి పాఠశాల వ్యాయమా ఉపాధ్యాయులు బొల్లెపెల్లి వీరస్వామి తెలిపారు.ఈ జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసి పట్టణశీలో ఈ నెల 4వ తేది నుండి 11వ తేది వరకు జరుగునని తెలిపారు. తన క్రీడా నైపుణ్యంతో వారణాసిలో జరిగే జాతీయస్థాయి సీనియర్ వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైన సూరా అనుకావ్యంజలిని తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గజ్జెల రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి ఎన్వి హనుమంత్ రెడ్డి, కోశాధికారి కే. క్రిష్ణ ప్రసాద్, ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ సీనేపెల్లి రాజు, ఉపసర్పంచ్ ఆగపాటి రాజు, గ్రామ వార్డు మెంబర్స్,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుమాస వేణు,పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. గతంలో కూడా ఈమె ఎనిమిది సార్లు వివిధ జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్నది.ప్రస్తుతం అను కావ్యంజలి కాకతీయ విశ్వవిద్యాలయంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయ శిక్షణలో కలదు.



## హృతిక్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

చిల్పూర్, జనవరి 02,తరంగాలు : చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన హృతిక్ రెడ్డి కుటుంబ సభ్యులను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శుక్రవారం పరామర్శించారు. ఇటీవల జరిగిన దుర్ఘటనలో హృతిక్ రెడ్డి మృతి పట్ల ఎంపీ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి తాను అం డగా ఉంటానని ఎంపీ భరోసా ఇచ్చారు. అనంతరం ఎంపీ డా.కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ హృతిక్ రెడ్డి మరణం చాలా బాధాకరం అన్నారు. విషయం తెలిసిన వెంటనే 31వ తేది నుండి జర్మనీలోని భారత రాయబార కార్యాలయం, జర్మనీ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ, మృత దేహాన్ని వీలైనంత త్వరగా భారత్కు తీసుకురా వడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## వాహనదారులు చాలా జాగ్రత్తగా ఉండాలి



వర్ధన్నపేట ఎస్సై సాయిబాబువర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 02,తరంగాలు : పొగ మంచు కారణంగా ఉదయం ప్రయాణం చేసే వాహనదారులు చాలా జాగ్రత్తగా ఉండాలని వర్ధన్నపేట ఎస్సై సాయిబాబు సూచించారు.ఈ సందర్భంగా ఎస్సై సాయిబాబు మాట్లాడుతూ పొగ మంచు వల్ల ఎదురుగా వస్తున్న వాహనాలు సరిగా కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహనదారులు తప్పనిసరిగా హెడ్లైట్లు వేసుకోవాలన్నారు. ముందు వెళ్తున్న వాహనాలను ఓవర్ టేక్ చేయవద్దన్నారు. వీలైతే తెల్లవారుజామున లేదా దట్టమైన పొగమంచు ఉన్నప్పుడు ప్రయాణాలు చేయకపోవడమే ఉత్తమం అన్నారు.నెమ్మదిగా నడపడం వల్ల అకస్మాత్తుగా కనిపించే అడ్డంకులను తప్పించుకోవచ్చు అన్నారు. మలుపులు తిరిగేటప్పుడు, లేన్ మారేటప్పుడు తప్పనిసరిగా ఇండికేటర్లు వేయండి.ముందు వెళ్తున్న వాహనానికి, మీ వాహనానికి మధ్య తగినంత దూరం ఉండేలా చూసుకోండి. విండ్ షీల్డ్ మీద మంచు పడితే వైపర్లను ఉపయోగించండి.అప్రమత్తంగా మ్యూజిక్ వినడం వంటివి చేయవద్దు. వార్నింగ్ లైట్ ఆన్ చేయడం వల్ల వెనుక నుంచి వచ్చే వారికి మీ వాహనం కనబడుతుంది. ఈ జాగ్రత్తలు పాటించడం ద్వారా పొగమంచు వల్ల జరిగే ప్రమాదాలను నివారించవచ్చు అని వర్ధన్నపేట ఎస్సై సాయిబాబు సూచించారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

## అధికారులను ఆదేశించిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

వరంగల్ ప్రతినిధి, 2 జనవరి, తరంగాలు: యూరియా పంపిణీ విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ఉదయం నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పిఏసిఎస్ ఎరువుల పంపిణీ కేంద్రాన్ని, అలాగే చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలోని ఎరువుల పంపిణీ కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా సొసైటీలో యూరియా నిల్వలు, యూరియా టోకెన్ల పంపిణీ విధానం, రైతులకు ఎరువుల పంపిణీ జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. అక్కడున్న రైతులతో నేరుగా మాట్లాడారు.రైతులు సౌకర్యంగా యూరియా పొందేందుకు






ఎక్కువ సంఖ్యలో కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి రైతు తన పంట విస్తీర్ణం ఆధారంగా మాత్రమే ఎకరానికి ఒక్క బ్యాగ్ యూరియా తీసుకోవాలని తెలిపారు.ప్రస్తుతం మొక్కజొన్న పంట వేసిన రైతులు మాత్రమే యూరియా తీసుకోవాలని తెలియజేశారు. నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలో 430 బస్తాలు, రామవరం గ్రామంలో 420 బస్తాలు, బంజీపేట్‌లో 170 బస్తాలు, చెంద్రాయపల్లిలో 170 బస్తాలు, జగన్నాథపల్లిలో 80 బస్తాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో 444 బస్తాలు, జల్లి గ్రామంలో 444 బస్తాలు, అక్కలచెడ్ గ్రామంలో 444 బస్తాల యూరియా



పంపిణీ చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు గోడౌన్‌లో ప్రస్తుతం 5,500 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, అర్హులైన ప్రతి రైతుకు యూరియా అందేలా పంపిణీ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి నీరజ, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి రైతుకు యూరియా అందేలా పటిష్ట చర్యలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిరైతులు అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దు**

**అందుబాటులో 13 వేల 180 మెట్రిక్ టన్నుల స్టాక్, ఆందోళన అవసరం లేదుకొణిజెర్ల, గోపవరం**

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 02 తరంగాలు : సాగు చేస్తున్న ప్రతి రైతుకు యూరియా అందేలా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకున్నదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కొణిజెర్ల మండలం కొణిజెర్ల, గోపవరం సహకార పరపతి సంఘం కార్యాలయం నందు ఏర్పాటు చేసిన యూరియా కేంద్రంలో కొనుగోలు ప్రక్రియను ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో యూరియా కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తూ యూరియా గురించి రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు భరోసా అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం మొత్తం



13 వేల 180 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. మార్క్ ఫెడ్ వద్ద 8822 మెట్రిక్ టన్నులు, ప్యాక్స్ వద్ద 917 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్స్ వద్ద 944 మెట్రిక్ టన్నులు, గతంలో మన దగ్గర ఉన్న స్టాక్ 2495 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. మొక్కజొన్న పండించే ప్రాంతాలలో యూరియా వాడకం అధికంగా ఉంటుంది గనుక అవి అధికంగా సాగు చేసే కొణిజెర్ల, చింతకాని, బోనకల్, ముదిగొండ మండలాల్లో అధికంగా యూరియా సేల్ పాయింట్స్ ఏర్పాటుకు చేశామని, ప్రతి 2000 ఎకరాల సాగు విస్తీర్ణానికి ఒక యూరియా సేల్ పాయింట్ ఉండే విధంగా చర్యలు చేపట్టామని, కొణిజెర్ల మండలంలో ఉన్న 7 సేల్ పాయింట్స్ కు అదనంగా మరో 9 సేల్ పాయింట్ లు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. యూరియా కోసం రైతులు ఏ సమయంలో రావాలో వారికి ముందస్తుగానే సమాచారం అందిస్తూ కూపన్లు కూడా జారీ చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైన మేర యూరియా అందుబాటు లో ఉందని తెలిపారు. రైతులు, అధికారులకు సహకరిస్తూ వారు సూచించిన సమయంలో వచ్చి యూరియా తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఒకే రైతు అతని సాగు విస్తీర్ణానికి అవసరమైన దానికంటే అధికంగా యూరియా తీసుకుని వెళ్లకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. రైతులు తమ



అవసరాల కోసం మాత్రమే యూరియా తీసుకొని వెళ్లాలని, అధికంగా యూరియా వాడకం వల్ల పంట సైతం దెబ్బ తింటుందని తెలిపారు. భవిష్యత్తులో యూరియా దొరుకుతుందో లేదో అనే అనుమానంతో ప్రస్తుతం అధికంగా కొనుగోలు చేసి స్టోర్ చేసుకుంటే యూరియా యొక్క నాణ్యత దెబ్బ తిని పంట నష్టం వచ్చే అవకాశం ఉందని, రైతులు ఎవరు ప్రస్తుత అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దని రైతులకు కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ ఎం. అపూర్వ, ఏ డి ఏ కరుణశ్రీ, మండల వ్యవసాయ అధికారి బాలాజీ, కొనిజర్ల మండల తహసీల్దార్ అరుణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## యూరియా పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 02 తరంగాలు : కొణిజర్ల లోని యూరియా పంపిణీ కేంద్రాలను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. సజావుగా పంపిణీ జరిగేలా చూసేందుకు ప్రాథమిక వ్యవసాయ క్రెడిట్ సొసైటీ (పీఏసీఎస్) సిబ్బంది, వ్యవసాయ అధికారి, ఎస్ హెచ్ వో,రైతులతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా అవసరమైన యూరియా అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకున్నారని, ఆందోళన చెందవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. లబ్ధిదారునికి పట్టాపాస్‌బుక్, ఆధార్ ఆధారంగా కూపన్లు జారీ చేయబడుతున్నాయని, కూపన్లు ఉన్నవారికి మాత్రమే సోసైటీలలో యూరియా జారీ చేయబడుతున్నాయని తెలిపారు. రైతులు పుకార్లను నమ్మకూడదని తగినంత యూరియా అందుబాటులో ఉందని నిబంధనల ప్రకారం పంపిణీ చేయబడుతుందని తెలిపారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు..



జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 2,(తరంగాలు):గత నెల ఈ డిసెంబర్ నెల 22 తారీఖున జనగామ జిల్లా కేంద్రంలోని దర్మకంచ మినీ స్టేడియంలో జరిగిన క్రాస్ కంట్రీ అథ్లెటిక్స్ సెలక్షన్స్ లో జఫర్గడ్ మోడల్ స్కూల్ విద్యార్థులు టి.విజయ్ 8000ఎంలిఎం పి సి -1 , టి.చరణ్ 6000ఎం , బి పి సి 1 సాయితేజ 4000ఎం9వ తరగతి మంచిలి ప్రతిభ కనబరిచి, 11వ తెలంగాణ రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ అథ్లెటిక్స్ పోటీలకు సెలెక్ట్ అయ్యారని జఫర్గడ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ కె శ్రీకాంత్ తెలిపారు. జిల్లా స్థాయిలో ఈనెల 3,4 తేదీలలో హైదరాబద్ లోని గచ్చీబౌళీ స్టేడియంలో జరగబోయే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారు. విద్యార్థుల ఎంపిక పట్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీకాంత్ లిపిఈటిలు బి రాజు, ఏ శ్రీనాథ్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులు అభినందించారు

పి ఆర్ టి యు టి ఎస్ వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ




జఫర్గడ్ జనవరి 2,(తరంగాలు):శుక్రవారం రోజున జడ్పీహెచ్ యస్ జఫర్గడ్ పాఠశాలలో పి ఆర్ టి యు టి యస్ ,టి యు టి యస్ మండల శాఖ ఆధ్వర్యంలో 2026 సంవత్సరం వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగినది. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ రఘునందన్ రెడ్డి మండల శాఖ అధ్యక్షులు కే సీతారామయ్య ప్రధాన కార్యదర్శి యు రామారావు మండల కార్యవర్గ సభ్యులు శ్రీ వెంకటేశ్వర్లు, భాస్కర్ మరియు రాష్ట్ర బాధ్యులు సదానందం ,ఖలీల్ పాషా, రాజు పెద్దిరెడ్డి, జఫర్గడ్ హై స్కూల్ ఇంచార్జి హెడ్మాస్టర్ శ్రవణ్ కుమార్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఛాంబర్ కమిటీని సత్కరించిన లారీ ఓనర్స్ అసోసియేషన్



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, జనవరి. 02,తరంగాలు:కేసముద్రం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షకమిటీని నూతనంగా ఎన్నికైన కేసముద్రం లారీ ఓనర్స్ అసోసియేషన్ శుక్రవారం ఘనంగా సత్కరించారు.ఈమేరకు నూతన సంత్సరాన్ని పురస్కరించుకొని కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోనీ మహాలక్ష్మి ట్రేడింగ్ కంపెనీ ఆవరణలో కేసముద్రం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వోలం ప్రభు కిరణ్, ఉపాధ్యక్షులు శ్రీరామ్ కిరణ్, కార్యదర్శి బోనగిరి ఉపేందర్, కోశాధికారి కొల్లూరు రమేష్, ముఖ్య సలహాదారులు, తోకల శ్రీనివాస్ రెడ్డి, గార్లపాటి ప్రమోద్, ప్రదీప్, కొల్లూరు శ్రీనివాస్, వ్యాపారస్తులు అర్జున్, నాగరాజు, ప్రముఖ వ్యాపారి తోట వెంకటేష్, సోసకాండ్ల సంపత్ రెడ్డిలను కేసముద్రం లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో కేసముద్రం లారీ ఓనర్స్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు అల్లి అశోక్ యాదవ్, ఉపాధ్యక్షులు ధరావత్ భీమా నాయక్, గౌరవాధ్యక్షులు గుగులోత్ వీరన్న నాయక్, కోశాధికారిగా జలగం వెంకటేష్ రావు, భూక్య అత్తిరాం నాయక్, సహాయ కార్యదర్శి చీరబోయిన యాకన్న యాదవ్, కార్యవర్గ సభ్యులు సిలువేరు శివాజీ, మేకల నాగరాజు, మేక శ్రీనివాస్, కసిరబోయిన దశరథం, ఎలగలబోయిన రాజు, మంద శ్రీకాంత్, మహమ్మద్ గోరేమియా, మహబూబ్, రాపోలు రవి, గుడికందుల బిక్షపతి, భూక్య రాంబాబు, నాగన్న బోయిన ప్రసాద్ లు పాల్గొన్నారు

## కార్యాలయాలలో ఉద్యోగులకు
# మెరుగైన వసతులు ఏర్పాటు చేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిప్రభుత్వ కార్యాలయాల మరమ్మత్తులు,**

**సౌకర్యాలపై ప్రతిపాదనలు సమర్పించాలి**

**పర్యాటకుల సౌకర్యార్థం హరిత హోటల్ నిర్మాణానికి**

**అనువైన స్థలం సేకరించాలిజిల్లా కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల పరిస్థితులపై క్షేత్ర స్థాయిలో పరిశీలన**

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 02 తరంగాలు : ప్రజా సేవలలో నాణ్యత పెంచే దిశగా ప్రభుత్వ కార్యాలయ మరమ్మత్తులు, మౌళిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న వివిధ శాఖల ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం సందర్శించారు. బస్ డిపో రోడ్‌లోని డిఆర్డీఎ భవనం, ఆర్ & బీ ఇంజనీరింగ్ కార్యాలయం, బాల రక్షా భవనం, గిరిజన భవనం, ఆర్ & బీ గెస్ట్ హౌజ్‌తో పాటు పలు ప్రభుత్వ శాఖల కార్యాలయాలను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి కలెక్టర్ ప్రస్తుత పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. కార్యాలయాల్లో ఉద్యోగులు, సిబ్బందితో కలెక్టర్ నేరుగా మాట్లాడి మౌళిక వసతులు, పని వాతావరణం, సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ భవనాల స్థితిగతులు, మరమ్మత్తుల అవసరం, విద్యుత్, నీటి సౌకర్యాలు, పారిశుద్ధ్యం, ఫర్నిచర్ వంటి అంశాలపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించే ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బందికి కార్యాలయంలో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయ భవనాల మరమ్మత్తులు, అవసరమైన మౌళిక వసతుల కల్పనపై శాఖల వారీగా సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి తక్షణమే సమర్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గిరిజన భవనం, ఆర్ & బీ గెస్ట్ హౌజ్‌ల ప్రస్తుత పరిస్థితులను



కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టి భవనాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే ఉద్యోగులకు అనుకూలమైన కార్యాలయ వాతావరణం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. అనంతరం జిల్లాలో పర్యాటక ప్రాంతాలకు వచ్చే పర్యాటకుల సౌకర్యార్థం మెరుగైన విడిది, భోజనం, వసతి కోసం నూతనంగా నిర్మించనున్న హరిత హోటల్ కు అనువైన ప్రదేశం, కావాలసిన స్థలం సేకరణకు ఖమ్మం కేంద్రంలో ఎన్ఎస్పీ క్యాంప్ తో పాటు పలు ప్రాంతాల ప్రభుత్వ భూములను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టి పెట్టుకొని ప్రజలకు అనుగుణంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను సేకరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, సర్వేయర్లు నాగేశ్వరరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీలోకి భారీ ఎత్తున చేరికలు

కాంగ్రెస్ పార్టీలో చేరిన బి ఆర్ఎస్ పార్టీ కేసముద్రం
మార్కెట్ మాజీ చైర్మన్ రాష్ట్ర ముదిరాజ్ కార్యదర్శి, నీలం సుభాషిని దుర్గేష్



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, జనవరి.02, తరంగాలు: గాంధీభవన్‌లోమహబూబాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖ నాయకులను టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు పట్ల ఆకర్షితులై తాము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని చేరికైన నేతలు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ప్రజలకు న్యాయం చేసే పాలనను అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ మాజీ చైర్మన్, రాష్ట్ర ముదిరాజు కార్యదర్శి నీలం సుహాసిని దుర్గేష్, రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్, సర్పంచ్ దొంతరబోయిన నరేష్, సారంపల్లి దేవేంద్ర మోహన్ రెడ్డి (సర్పంచ్), సర్పంచ్ దారావత్ కైక, మాజీ ఎంపీటీసీ రవి నాయక్, మూడవత్ బుజ్జీ శంకర్, వాళ్ళందాసు రవి, రడం శ్రీను, తుంపిల్ల వెంకన్న, కొలిపాక బాబు, సంకెపల్లి శ్రీనివాస్ రెడ్డి, కాంపటి వీరయ్య, యాకుబ్ రెడ్డి, కొప్పుల వెంకట్ రెడ్డి, పోరెడ్డి రాం రెడ్డి, పాశం రాం రెడ్డి, పుచ్చకాయల వెంకట్ రెడ్డి, కముటం స్వామి, కముటం శ్రీను, కముటం శ్రీధర్, కముటం పెద్ద కుమార్ స్వామి, రడం చిన్న వెంకన్న, కొలిపాక శ్రీను, నీలకుర్తి కళ్యాణ్ రెడ్డి, బొల్లా రాజాలు, శ్రీశైలం, నారాయణ, బొల్లా చిన్న దూడన్న, కీర్తి సంపత్, శీలం సత్యనారాయణ, పరికిపండ్ల అశోక్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే పెద్ద సంఖ్యలో వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ పి ఏ సి ఎస్ డైరెక్టర్లు, మహబూబాబాద్ జిల్లా ముదిరాజు సంఘ యువ నాయకులు మరియు ఇతర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. పార్టీలో చేరిన ప్రతి నాయకుడికి కాంగ్రెస్ కుటుంబం తరఫున స్వాగతం పలుకుతూ, ప్రజాసేవలో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నీలం సువాసిని దుర్గేష్ ముదిరాజ్ , బిఆర్ఎస్ సర్పంచులు, ఉప సర్పంచ్లు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, సుమారు 500 మంది నాయకులు, కార్యకర్తలు, శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్ధ, క్రీడా శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్.భూక్య మురళి నాయక్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ,మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ రెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి ,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కంకర అయ్యప్ప రెడ్డి, ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,మాజీ పిఎస్ఈఎస్ చైర్మన్ బండారు వెంకన, పిసిసి మెంబర్ దస్రు నాయక్,మేకల వీరన్న యాదవ్, చిలువేరు సమ్మయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత మాసోత్సవం

సీట్ బెల్ట్ వాడకంపై అవగాహన కల్పించారు
అనంతరం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పది కేసులు నమోదు చేశారు.




మహబూబాబాద్,ప్రతినిధి, జనవరి. 02, తరంగాలు:రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని గీతాంజలి స్కూల్ & ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కళాశాల పిల్లలకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలం లలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతీ ఒక్కరు బాధ్యతయాతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ ఎం.సాయి చరణ్, వెంకట్ రెడ్డి, అన్నారు..ఈ కార్యక్రమంలో ఎంఇఓ వెంకటేశ్వర్లు కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు



## ఖమ్మం ప్రెస్ క్లబ్ ఈసీ మెంబర్ గా బి.అప్పారావు

టీజేఎఫ్ ప్రెస్ క్లబ్ కమిటీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు




ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 02 తరంగాలు : నూతన సంవత్సరం లో బి.అప్పారావు అను నన్ను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీజేఎఫ్ ప్రెస్ క్లబ్ ఈసీ మెంబర్ గా ప్రేమతో ఎన్నుకున్నందుకు జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ఉపాధ్యక్షులు చిర్రా రవి, ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ప్రెసిడెంట్ గుద్దేటి రమేష్ లకు , కార్యవర్గ సభ్యులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. జర్నలిస్టుల సంక్షేమాభివృద్ధి లక్ష్యంగా పోరాటం చేస్తున్న టి యు డబ్ల్యూ జే (టి జె ఎఫ్) యూనియన్ చేపట్టే ప్రతి కార్యక్రమంలో కూడా ముందుగా పాల్గొంటూ యూనియన్ ఐక్యత కోసం పోరాడుతానన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ వారందరికీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, లతో పాటు ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు కు పేరు పేరు వరుసన కృతజ్ఞతలు తెలియజేశారు

## ప్రస్తుత ఉదయం వేళల్లో జిల్లాలో పొగమంచు

వేగం తగ్గించి వాహనం నడపాలి



మహబూబాబాద్,ప్రతినిధి, జనవరి.02,తరంగాలు: మహబూబాబాద్ జిల్లా పొగ మంచు కారణంగా దృశ్యమానత తగ్గి రోడ్డు ప్రమాదాల ప్రమాదం అధికంగా ఉంటుందని అందువల్ల వాహనాలు నడిపేట ప్పుడు నెమ్మదిగా ప్రయాణించడంతో పాటు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలకు సూచనలు పొగమంచు ఉన్న సమయంలో వేగం తగ్గించి వాహనం నడపాలి హెడ్లైట్స్ ఫాగ్ లైట్స్ తప్పనిసరిగా ఉపయోగించాలి వాహనాల మధ్య తగిన దూరం పాటించాలి అనవసరంగా ఓవర్‌టేక్ చేయరాదు మద్యం సేవించివాహనం నడపకూడదు ద్విచక్ర వాహనదా రులు హెల్మెట్ ధరించాలి వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ వినియోగించరాదు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పోలీసు శాఖకుసహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు

## రానున్న రోజుల్లో బీఆర్ఎస్ దే అధికారం బీఆర్ఎస్ పార్టీ

కేసముద్రం మండల అధ్యక్షుడు మొహమ్మద్ నజీర్ అహ్మద్



కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి, జనవరి. 0 2, తరంగాలు:కేసముద్రం మండలంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం రానున్న మున్సిపాలిటీ ఎంపీటీసీ ఎన్నికలలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మొహమ్మద్ నజీర్ అహ్మద్ అన్నారు. కొందరికి పార్టీలో చేరిన అనతి కాలంలో ఉత్తమ పదవులు ఇచ్చి గౌరవించినప్పటికీ అది మర్చిపోయి ఏవో సాకులు చెబుతూ పార్టీ మారడం శోచనీయమన్నారు. పకడ్బందీ ప్రణాళిక, క్రమశిక్షణతో కూడిన బలమైన పార్టీ బీఆర్ఎస్ అని,ఈ మేరకు గులాబీ శ్రేణులు గతంలో తమ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను,అభివృద్ధిని ప్రజాక్షేత్రంలో వివరించి పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. టిఆర్ఎస్ పార్టీకి ఇద్దరూ ముగ్గురు దూరమైనంత మాత్రాన పార్టీ ఏమి నష్టం లేదని, మండలంలోని విఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు చింతించాల్సిన అవసరం లేదని, రెండేళ్ల తరువాత వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే కాబట్టి బాధపడాల్సిన అవసరం లేదు అని పార్టీని గ్రామాలలో మున్సిపాలిటీలో ఇంకా బలంగా అయ్యేలా చేసి పార్టీని వీడిన వారికి అర్థమయ్యేలా చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, మండల అధికార ప్రతినిధి మోడం రవీందర్ గౌడ్, కాట్రపల్లి నూతన సర్పంచ్ యదరబోయిన సూరయ్య, మండల నాయకులు కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఎనుమాల ప్రభాకర్,తార సింగ్, సంజీవ,సాయి,వెంకన్న, రాజు,శీను,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఎన్నికలకు సీపీఐ(ఎం) సన్నద్ధం


కార్పొరేషన్ ఎన్నికల లో సత్తా చాటాలి
సీపీఐ ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని, నున్నా




ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 02 తరంగాలు : ఖమ్మం: నగర కార్పొరేషన్ ఎన్నికలలో సీపీఐ ఎం సత్తా చాటాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవనం నందు పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ అధ్యక్షతన జరిగిన ఖమ్మం నియోజకవర్గం వర్క్ షాప్ లో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో సీపీఐ (ఎం) అభ్యర్థులు అత్యధిక స్థానాలు గెలిచి తమ సత్తా చాటాలనిడసీపీఐ(ఎం) కి పూర్వవైభవం తెవాలని, ఇందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఖమ్మం నగరంలో అనేకమంది అమరవీరుల త్యాగాలతో పార్టీ నిర్మించబడిందని తెలిపారు. పేదలు, బడుగులు, బలహీన వర్గాల కోసం పనిచేసిన వారి ఆశయాలను కొనసాగించేందుకు ఎర్రజెండా ఎగురవేసి పార్టీ పునర్వైభవం సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఖమ్మం మున్సిపల్ అభివృద్ధి సిపిఎం పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. 35 ఏళ్ల పాటు సిపిఎం పార్టీ పాలనలో నగరం అనేక విధాలుగా అభివృద్ధి చెందిందని, ఎటువంటి పక్షపాతం లేకుండా స్వచ్ఛమైన పాలన సిపిఎం తోని సాధ్యమవుతుందని వారు గుర్తు చేశారు. పార్టీ ప్రజాప్రతినిధులు గెలిస్తేనే ప్రజలకు నిజమైన న్యాయం, సంక్షేమం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, యర్రా శ్రీనివాస్, మాదినేని రమేష్, జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, షేక్ మీరా సాహెబ్, ఎం ఏ జబ్బార్, ఎస్ నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, భూక్యా శ్రీనివాస్ , డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు పత్తిపాక నాగసులోచన, కార్యదర్శులు బోడపట్ల సుదర్శన్, షేక్ నాగుల మీరా , ఖమ్మం నగర కార్పొరేటర్లు ఎర్ర గోపి, ఎల్లంపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేట్ స్కూల్ బస్సు ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి

బస్సు డ్రైవర్ నిర్లక్ష్య డ్రైవింగ్ వల్లనే ప్రమాదం జరిగింది
స్కూల్ యాజమాన్యమే బాధ్యత వహించాలి
గాయపడిన స్కూల్ విద్యార్థులను తక్షణమే ఆదుకోవాలి
స్కూల్ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ పోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొర కొప్పు రామారావు



డిమాండ్ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 02 తరంగాలు : ఖమ్మం జిల్లా వేంసూర్ మండలం మద్దులగూడెం గ్రామానికి చెందిన శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రయాణం చేసే బస్సు గణేష్ పాడు-సోబ్బాయిగూడెం గ్రామాల మధ్య ప్రమాదానికి గురికావడం బాధాకరమని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు ఆవేదన వ్యక్తశీ చేశారు. బస్ డ్రైవర్ మద్యం సేవించి, నిర్లక్ష్యపు డ్రైవింగ్ చేయటం వల్ల మాత్రమే ప్రమాదం జరిగిందని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఆర్టిఏ రూల్స్ కి విరుద్ధంగా బస్సులను నడుపుతున్నారని,బస్సు డ్రైవర్ మద్యం సేవించి బస్ ను నిర్లక్ష్యశీగా డ్రైవ్ చేయటం వల్ల బస్సు ప్రమాద ఘటన జరిగిందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపటం నేరమని తెలిసికూడా, డ్రైవర్లు బస్సు లను నడిపటం ఆర్టిఏ రూల్స్ కు విరుద్ధమని, అటువంటి డ్రైవర్లతో స్కూల్ పిల్లల బస్సు ను నడిపించటం క్షమించడం నేరమని అన్నారు. బస్సు ప్రమాద సమయంలో 60 మంది విద్యార్థులు బస్సులో ఉన్నారని, ప్రమాదం బలంగా జరిగితే అందరు ప్రాణాలు పోయేవని అన్నారు. బస్సు ప్రమాద ఘటనకు కారణమైన ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం పైన నిర్లక్ష్యంగా డ్రైవ్ చేసిన డ్రైవర్ పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కోడిపందాలు నిర్వహిస్తున్న ఎనిమిది మందిపై కేసులు నమోదుఎస్సై తల్లాడ వెంకటకృష్ణ



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 02 తరంగాలు : తల్లాడ మండల పరిధిలోని పినపాక గ్రామ శివారులో కోడిపందాలు నిర్వహిస్తున్న ఎనిమిది మందిని తల్లాడ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. వారి నుంచి 1500 రూపాయలు, 2 పందెం కోళ్లు, 5 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కోడి పందాలను అరికట్టడానికి నిరంతర నిఘా ఉంచి, పండుగల సమయంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ, చట్ట విరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

# గోల్డ్ మెడల్ సాధించిన, రమాదేవికి ఆర్మీ ఉద్యోగం సాధించిన దీపక్ కుఘనంగా సన్మానం

సంగెం జనవరి 02 తరంగాలుచింతలపల్లి గ్రామానికి చెందిన దామేరుప్పల రమాదేవి శ్రీలంకలో జరిగిన పోరాట్రోలో బాల్ పోటీలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచి గోల్డ్ మెడల్ అందుకున్న సందర్భంగా... తిమ్మాపురం గ్రామానికి చెందిన పరికి దీపక్ ఆర్మీలో ఉద్యోగం సాధించిన సందర్భంగా సంగెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ మాధవరావు అధ్యక్షతన సమాజ సేవకులు పులి రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచిన వారినీ మెమొంటో, పూల బొకే, శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ చిన్నతనంలోనే పోలియోతో రెండు కాళ్లు చచ్చు పడిపోయిన సంకల్పంతో ముందుకు సాగుతూ అనుకున్న విజయం సాధించి భారతదేశానికి ఎంతో పేరు తెచ్చిన రమాదేవి యువతి యువకులకు ఆదర్శంగా నిలిచారు

అని వారు ఉన్నారు మాజీ ఎంపీపీ కందకట్ల కళావతి నరహరి మాట్లాడుతూ యువత చదువుకునే వయసులో చాలా చక్కగా చదువుకొని మంచి మార్గంలో నడవాలి దేశం కోసం ఆర్మీ ఉద్యోగం ఎంచుకున్న దీపక్ నిజమైన హీరో అని అన్నారు సంగెం గ్రామం సర్పంచ్ పేర్ల లలితా రమేష్ మాట్లాడుతూ చెడు అలవాట్లకు దూరంగా ఉండి, మంచి మార్గంలో విద్యార్థులు నడవాలి, భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఆకాంక్షిస్తున్నానని వారు అన్నారు...ఈ కార్యక్రమంలో ఎస్సై వంశీకృష్ణ, మాజీ ఎంపీపీ కందగడ్ల కళావతి సామాజిక సేవకులు పులి రాజశేఖర్ నరహరి సర్పంచులు పేర్ల లలితా రమేష్, పెంతల సువర్ణ, రౌతు కోటేశ్వర్, మాడిశెట్టి చందర్, తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీటీసీ జగన్నాథ చారి, కళాశాల అధ్యాపకులు బుచ్చిరెడ్డి అనిల్, కుమార్, తదిర్లు పాల్గొన్నారు



# అంగన్ వాడీ కేంద్రాలలో యూనిఫాం అందజేత.

.పాలేరు,02 జనవరి (తరంగాలు) : అంగన్ వాడీ కేంద్రాలలో ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తుందని పాలేరు సర్పంచ్ బాణోత్ నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం పాలేరు సెక్టార్ సూపర్ వైజర్ పుష్పలత సమక్షంలో అంగన్ వాడీ పిల్లలకు ప్రభుత్వంనుంచి మంజూరైన ఏకరూపదుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్ వాడీ సిబ్బంది గ్రామసర్పంచ్ బాణోత్ నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ ఎలిశెట్టి ఉపేందర్ లను ప్రత్యేకంగా ఆహ్వానించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని అన్ని అంగన్ వాడీ కేంద్రాల విద్యార్థులు, టీచర్లు, ఆయాలు హాజరైనారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాణోత్ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్ వాడీ కేంద్రాల బలోపేతంలో భాగంగా విద్యార్థులందరూ ఏకరూప దుస్తులతో ఉండాలనే ఉద్దేశంతో యూనిఫాం అందించిందని తెలిపారు. గ్రామంలోని పిల్లలు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు సహకరించాలన్నారు. అంగన్ వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం అందుతుందని తెలిపారు. విద్యార్థులకు మానసిక ఆనందం కోసం అనేక రకాల ఆటలు, పాటలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. అంగన్ వాడీ కేంద్రాలలో అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్ వాడీ కేంద్రాలకు పంపించడం వల్ల పిల్లలకు పాఠశాల అంటే భయం పోతుందని తెలిపారు. ప్రాథమిక దశలో వారికి విద్యాబోధన సులభతరం అవుతుందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో సూపర్ వైజర్ పుష్పలత, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయరూపిణి, ఉపాధ్యాయురాలు స్రుజన, గ్రామ పంచాయతీ కార్యదర్శి బీ హరీష్, విద్యార్థుల తల్లిదండ్రులు, అంగన్ వాడీ టీచర్స్ ఇందిర, కళ్యాణి, జయమ్మ, రంగమ్మ, ఆయా మంగవతి, బిల్ కలెక్టర్ సైదులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## జెసిబి లతో అక్రమ తవ్వకాలు చేపడితే కఠిన చర్యలే



...సంగెం జనవరి 2 తరంగాలు జెసిబి లతో అక్రమంగా తవ్వకాలు చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై హెచ్చరించారు. ఎస్సై వంశీ కృష్ తెలిపిన వివరాల ప్రకారం వివాదంలో ఉన్న ఓ రైతు భూమిలో ఉన్న పైపులైను యజమానికి తెలవకుండా తొలగించి నందుకు కుంటపల్లి గ్రామానికి చెందిన జెసిబి ని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశామని తెలిపారు.చట్టాన్ని అతిక్రమించి జెసిబి లు ఇతర వాహనాలు వాడి ఇల్లీగల్ పనులు చేసినట్లయితే వాహనాలు సీజ్ చేసి కోర్టుకు తరలించడం జరుగుతుంది అని హెచ్చరించారు. గతంలో మొరం అక్రమ దందాలను ఎన్నోసార్లు కాపడానికి పలువురు ప్రజలు ప్రయత్నం చేసిన సాధ్యం కాలేదు. ఎస్సై వంశీకృష్ణ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి మండలంలో అక్రమ మొరం దందాపై తనదైన స్టైల్ లో ఉక్కు పాదం మోపటంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జెసిబి పట్టుకున్న వారిలో ఎస్సైతోపాటు పోలీస్ సిబ్బంది కిషోర్ తదితరులు ఉన్నారు.

## అంగన్ వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**.రాజుపేట బజార్ సర్పంచ్ భూక్యా శిరీష**



పాలేరు ఆర్సీ, 02జనవరి (తరంగాలు) : ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాజుపేట బజార్ సర్పంచ్ భూక్యా శిరీష అన్నారు. శుక్రవారం గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రంలో సెక్టార్ సూపర్ వైజర్ ఉమశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రీస్కూల్ పిల్లలకు యూనిఫాం పంపిణీ కార్యక్రమానికి సర్పంచ్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ఏకరూపదుస్తులు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ.. అంగన్ వాడీ కేంద్రాలలో అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు వెళ్లే వయసు వచ్చేవరకు అంగన్ వాడీ కేంద్రాలకు పంపించి కేంద్రాలలో ప్రభుత్వంనుంచి అందిస్తున్న పోషకాహారం, యూనిఫాం, పిల్లల కోసం ఏర్పాటు చేస్తున్న ఆట వస్తువులను ఉపయోగించుకోవాలని కోరారు. అంగన్ వాడీ కేంద్రాలకు పంపించడం వల్ల పిల్లలకు పాఠశాల అంటే భయం పోతుందని తెలిపారు. ప్రాథమిక దశలో వారికి విద్యాబోధన సులభతరం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ఉమశ్రీ, విద్యార్థుల తల్లిదండ్రులు, అంగన్ వాడీ టీచర్స్ హైమావతి, సునీత, పంచాయతీ కార్యదర్శి కోట శ్రీను, ఆయాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి.

**అంగన్ వాడీ సూపర్ వైజర్ సువర్చల**

పాలేరు ఆర్సీ,02 జనవరి (తరంగాలు) : ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అంగన్ వాడీ సూపర్ వైజర్ సువర్చల సూచించారు. శుక్రవారం కూసుమంచి మండలకేంద్రం లోని నాలుగు అంగన్ వాడీ కేంద్రాలలో ప్రీస్కూల్ విద్యార్థులకు ప్రభుత్వంనుంచి మంజూరైన ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాజెక్ట్ సీడీపీవో ఆదేశాను సారం పిల్లలకు మంజూరైన దుస్తుల పంపిణీకార్యక్రమానికి గ్రామ ప్రజాప్రతినిధులను ఆహ్వానించి, చిరు సన్మానం చేశామన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొండ క్రిష్ణవేణి, ఉప సర్పంచ్ చెన్ను వెంకటరమణలను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి వారిచే పిల్లలకు దుస్తులు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం చిన్నపిల్లల సంక్షేమాన్ని కోరి వారికి అంగన్ వాడీ కేంద్రాలలో సకల సౌకర్యాలు



కల్పిస్తున్నది అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు వెళ్లే వయసు వచ్చేవరకు అంగన్ వాడీ కేంద్రాలకు పంపించి కేంద్రాలలో ప్రభుత్వంనుంచి అందిస్తున్న పోషకాహారం, యూనిఫాం, పిల్లల కోసం ఏర్పాటు చేస్తున్న ఆట వస్తువులను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సువర్చల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అంగన్ వాడీ టీచర్స్ పుష్పలత, లక్ష్మీకాంతమ్మ, వరలక్ష్మి, పద్మ, ఆయాలు తదితరులు పాల్గొన్నారు

## సమ్మక్క సారలమ్మ ను కుటుంబ సమేతంగా దర్శించుకున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు

జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 2,(తరంగాలు): తెలంగాణ కుంభమేళా మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్యకుటుంబసమేతంగా దర్శించుకుని సమ్మక్క,సారలమ్మ గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంచాల ఎల్లయ్య మాట్లాడుతూ ఆసియా ఖండంలో అత్యంత పెద్ద జాతర మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అని,ఈ జాతరకోసం ప్రభుత్వం ప్రత్యే క ఏర్పాట్లు చేసిందని.మహిమగల సమ్మక్క సారలమ్మ తల్లులను ఈ రోజు దర్శించుకుని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన లిస్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య.



## పోయిన ఫోను తిరిగి అప్పగించిన పోలీసులు జఫర్గడ్




ప్రతినిధి, జనవరి 2,(తరంగాలు): నెల్లికుదురు గ్రామానికి చెందిన దేవరాయ సురేష్ అనే వ్యక్తి స్టేషన్ ఘన్పూర్ బంధువుల ఇంటికి వచ్చి తిరిగి వెళ్తుండగా మార్గం మధ్యలో జఫర్గడ్ గ్రామ శివారులో తన ఫోన్ను పోగొట్టుకున్నాడు.అదె గ్రామానికి చెందిన నజీర్ కు దొరికింది. దానిని వెంటనే పోలీస్ స్టేషన్ లో అప్పగించగా పోలీస్ వారు హా ఫోన్ ను సురేష్ కు అప్పగించారు. సురేష్, నజీర్ కు, పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేసారు.



### విదేశాల్లో షూటింగ్
## అప్పుడు నిధి ఏం చేస్తుందంటే?

సౌత్ బ్యూటీ నిధి అగర్వాల్ హీరోయిన్ గా వస్తున్న సినిమా ది రాజా సాబ్. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటించిన సినిమాకు మారుతి దర్శకత్వం వహించారు. కామెడీ హార్రర్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ మూవీలో నిధి అగర్వాల్ తో పాటూ మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కూడా హీరోయిన్లుగా నటిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 9న రాజా సాబ్ ప్రేక్షకుల ముందుకు రానుందిరాజా సాబ్ ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొంటున్న నిదిరిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ ను వేగవంతం చేసింది. అందులో భాగంగానే మీడియా ముందుకొచ్చి రాజా సాబ్ ను తెగ ప్రమోట్ చేస్తున్నారు నిధి. అయితే ప్రస్తుతం నిధి పేరు టాలీవుడ్ ఇండస్ట్రీలో మార్మోగిపోతుంది. రాజా సాబ్ ప్రమోషన్స్ లో భాగంగా ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్న నిధి పలు ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడిస్తున్నారువిదేశాలకు వెళ్లినప్పుడు నేనే వండుకుంతాను షూటింగ్ కోసం గ్రీస్ వెళ్లినప్పుడు బ్రేక్‌ఫాస్ట్, డిన్నర్ కోసం సొంత గ్యాస్ సిలిండర్, పాన్, కిరాణా సామాగ్రిని తీసుకెళ్తానని, బయటకు వెళ్లినప్పుడు హెల్తీ ఫుడ్ కావాలంటే ఇవి తప్పవని, అన్నీ తీసుకెళ్లి తానే సొంతంగా వండుకుని బ్రేక్‌ఫాస్ట్, డిన్నర్ హెల్తీగా తింటానని నిధి చెప్పుకొచ్చారు. విదేశాలకు వెళ్లినప్పుడు తాను ఫుడ్ గా బ్రెడ్, అవకాడో, ఎగ్స్ ఎక్కువగా తీసుకుంటానని నిధి తెలిపారుషూటింగ్ కు ఇబ్బంది రాకూడదనే.బయటకు వెళ్లినప్పుడు హెల్తీ ఫుడ్ తినకపోతే ఆరోగ్యంపుడ్ ను ఉండేందుకే తాను ఇలా సెటప్ చేసుకున్నట్టు నిధి చెప్పుకొచ్చారు. ఫాలో అవొచ్చని కూడా ఆమె తెలిపారుప్రభాస్ ట్రూ డార్లింంచిత్ర ప్రమోషన్స్ లో భాగంగా ప్రభాస్ గురించి మాట్లాడుతూ, ఆయన ట్రూ డార్లింగ్ అని, చాలా కైండ్, రియల్లీ టాలెంటెడ్ అని, చాలా హంబుల్ మరియు ఎంతో అదుతేమైన వ్యక్తి అని నిధి చెప్పుకొచ్చారు.

### రెడ్ డ్రెస్ లో హొయలు
## పోతున్న తెలుగమ్మాయి!

ప్రియాంక జవాల్కర్.. నటిగా అరంగేట్రం చేయడాని కంటే ముందు టాప్ వీచీజ కంపెనీలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేసింది. ఈమె సినీ రంగుల ప్రపంచంలో నటిగా గుర్తింపు తెచ్చుకోవాలని జాబ్ ని కూడా వదిలేసింది.దీఎ: మీుసష్ట్రబ =వసుఎఎ । 2 జీుఅ 2026 4:14 ్రావీప్రముఖ తెలుగమ్మాయి ప్రియాంక జవాల్కర్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తన అందంతో, నటనతో భారీ పాపులారిటీ అందుకున్న ఈమె ఆంధ్రప్రదేశ్ అనంతపురంకు చెందినవారు. 1992 నవంబర్ 12న ఆంధ్ర ప్రదేశ్ లోని అనంతపురంలో మరాఠీ మాట్లాడే కుటుంబంలో జన్మించారు. అనంతపురంలో ాా=+ స్కూల్ నుండి తన స్కూల్ విద్యాభ్యాసాన్ని పూర్తి చేసిన ఈమె.. ఆ తర్వాత కంప్యూటర్ సైన్స్ లో డిగ్రీ పట్టా అందుకుంది. ఇక హైదరాబాదులోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ నుండి ఫ్యాషన్ డిజైనింగ్ లో డిప్లొమా కూడా పూర్తి చేసింది ప్రియాంక.తన అందంతో అందాలు ఆరబోస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఈమధ్య కాలంలో ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి సోషల్ మీడియాలో యాక్టివ్ అయిన ఈమె తాజాగా న్యూ ఇయర్ సందర్భంగా అందాలు ఆరబోస్తూ ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది ప్రియాంక జవాల్కర్. రెడ్ డ్రెస్ ధరించిన ఈమె అందులో అందాలు ఆరబోస్తూ ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. కొత్త సంవత్సరం సందర్భంగా హాట్ అందాలు వలకబోస్తూ అభిమానులను సర్ప్రైజ్ చేసింది. మొత్తానికైతే చాలా రోజుల తర్వాత గ్లామర్ ట్రీట్ ఇచ్చింది ప్రియాంక జవాల్కర్. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో తెగ హల్చల్ చేస్తున్నాయి.ప్రియాంక జవాల్కర్.. నటిగా అరంగేట్రం చేయడాని కంటే ముందు టాప్ వీచీజ కంపెనీలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేసింది. ఈమె సినీ రంగుల ప్రపంచంలో నటిగా గుర్తింపు తెచ్చుకోవాలని జాబ్ ని కూడా వదిలేసింది. అలా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈమె మొదట్లోనే మంచి బ్లాక్ బస్టర్ విజయాలను అందుకుంది. అందం, అభినయంతో ఆడియన్స్ హృదయాలు దోచుకున్న ప్రియాంకకు అనుకున్నంత స్థాయిలో అవకాశాలు లభించడం లేదు ఇక ఇప్పుడు సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తోంది.ఇకపోతే టాక్సీవాలా సినిమాతో మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాతో పాపులారిటీ కూడా దక్కించుకుంది. ఆ తర్వాత కిరణ్ అబ్బవరం హీరోగా వచ్చిన ఎస్ఆర్ కళ్యాణమండపం సినిమాతో కూడా మరో విజయాన్ని అందుకుంది. ఈమె నటించిన సినిమాలు మంచి విజయం అందుకుంటున్నాయి కానీ అనుకున్నంత స్థాయిలో అవకాశాలైతే తలుపు తట్టడం లేదు. ఇక ఇప్పుడు హీరోయిన్ గా అవకాశాలు లేకపోయేసరికి క్యారెక్టర్ ఆర్టిస్ట్ పాత్రలు కూడా చేయడానికి సిద్ధమయ్యింది.కనీసం ఇప్పటికైనా ప్రియాంకతో అవకాశాలు తలుపుతడతాయేమో చూడాలి. కానీ సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్ గా ఉంటే తన అందాలతో అభిమానులను మెస్మరైజ్ చేయడమే కాకుండా ఫాలోవర్స్ ని కూడా పెంచుకుంటుంది ఈ ముద్దుగుమ్మ. మరి ఇప్పటికైనా సరైన అవకాశం లభించాలని అభిమానులు చాలా ఆశగా ఎదురుచూస్తున్నారు.



## సాయిపల్లవిని ఇబ్బందిపెట్టిన దురంధర్?



దక్షిణాదిన ఎదురేలేని స్టార్ గా వెలిగిపోతోంది సాయిపల్లవి. వరుసగా బ్లాక్ బస్టర్ హిట్స్ లో నటిస్తోంది. అసలు జయాపజయాలతో పని లేని నటిగా వరుస అవకాశాలు అందుకుంటోంది. తనదైన నటన, అదుతే డ్యాన్సింగ్ స్కిల్‌తో ఇప్పటికే పరిశ్రమలోకి వేవ్స్ పంపిన సాయిపల్లవి ఇటీవల వరుసగా పాన్ ఇండియన్ సినిమాల్లో అవకాశాలు అందుకుంటోంముఖ్యంగా నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న %--%రామాయణం%--%లో సీతాదేవి పాత్రలో అవకాశం అందుకుంది ఈ భామ. ఈ చిత్రంలో రణబీర్ కపూర్ శ్రీరాముడిగా నటిస్తున్నారు. దీంతో పాటు మిస్టర్ పరొక్ట్ అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ సరసన నటించిన రొమాంటిక్ డ్రామా మేరే రహెూ విడుదలకు సిద్ధమైంది. సాయిపల్లవి మరోసారి క్లాసిక్ మూవీతో ఫ్యాన్స్ ని అలరించనుంఅయితే సాయిపల్లవి సినిమాకి %--%దురంధర్%--% బిగ్ బ్రేక్స్ వేసాడని గుసగుస వినిపిస్తోంది. నిజానికి %--%మేరే రహే%--% చిత్రాన్ని గత ఏడాది డిసెంబర్ 12న విడుదల చేయాలని ప్లాన్ చేసారు. కానీ అనూహ్యంగా వాయిదా పడింది. దీనికి కారణం రణ్‌వీర్ సింగ్ నటించిన %--%దురంధర్%--% అదుతేంగా ఆడుతుండటమే. ఈ చిత్రం విడుదలై కొన్ని వారాల పాటు అద్భుత వసూళ్లను సాధించిన సంగతి తెలిసిందే. అదే సమయంలో కార్తీక్ ఆర్యన్ రొమాంటిక్ కామెడీ కూడా విడుదలైంది. దీంతో ఇది సరైన సమయం కాదని భావించి అమీర్ ఖాన్ బృందం ఈ చిత్రాన్ని తరవాత విడుదల చేయాలని నిర?యించినట్టు తెలిసిందిఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ చిత్రం ఇప్పుడు 2026 వేసవిలో విడుదల కానుంది. పరిశ్రమలోని ప్రముఖులు జూలై రిలీజ్ సరైన ఏప్రిల్ 2025 నాటికి టాకీ చిత్రీకరణ ముగిసింది. ఈ ప్రాజెక్ట్ మార్కెటింగ్ బాధ్యతలను స్వయంగా ఆమిర్ ఖాన్ చూసుకుంటున్నారు. ట్రేడ్ ప్రకారం.. రిలీజ్ తేదీని వాయిదా వేయడం వెనక అమీర్ కీలక పాత్ర పోషించారు. డిసెంబర్ చాలా ఒత్తిడితో కూడిన సమయం. దురంధర్ అదుతేంగా ఆడుతోంది. కార్తీక్ సినిమా కూడా వచ్చింది. అందుకే దీనిని వాయిదా వేసారని తెలుస్తోంది. %--%మేరే రహెూ%--% వంటి కంటెంట్ ఆధారిత ప్రేమథా చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆ రెండిటితో పోటీపడి బలమైన స్థానం సంపాదించుకోవడం కష్టమని ఆ అంతర్గత వ్యక్తి పేర్కొన్నారు.




## అక్కినేని ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్..

వినరో భాగ్యం విషు?కథ ఫేమ్ మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను అన్నపూర? స్టూడియోస్, సితార ఎంటర్టైన్మెంటస్ బ్యానర్లలో అక్కినేని నాగార్జున, నాగవంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.అక్కినేని హీరో అఖిల్ నటిస్తున్న తాజా యాక్షన్ మూవీ లెనిన్. వినరో భాగ్యం విషు?కథ ఫేమ్ మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను అన్నపూర? స్టూడియోస్, సితార ఎంటర్టైన్మెంటస్ బ్యానర్లలో అక్కినేని నాగార్జున, నాగవంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ఈ మూవీపై అక్కినేని ఫ్యాన్స్ ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.జనవరి 5న లెనిన్ ఫస్ట్ సింగిల్ఈ మూవీలో అఖిల్ మాస్ క్యారెక్టర్ లో కనిపించనున్నారని ఆల్రెడీ టైటిల్ గ్లింప్స్ చూస్తే క్లారిటీ వచ్చింది. ఇదిలా ఉంటే ఈ మూవీ నుంచి మేకర్స్ ఇప్పుడో ఎగ్జైటింగ్ అప్డేట్ ను అందించారు. లెనిన్ మూవీ ఫస్ట్ సింగిల్ గురించి చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో అప్డేట్ ను ఇచ్చింది. జనవరి 5వ తేదీన లెనిన్ నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్ కానుందని, సినిమా ఈ ఇయర్ సమ్మర్ లో రిలీజ్ కానుందని ఓ పోస్టర్ ద్వారా అనౌన్స్ చేయగా ఈ వార్త తెలుసుకుని అక్కినేని ఫ్యాన్స్ ఫుల్ జోష్ లో ఉన్నారులెనిన్ డిజప్పాయింట్ చేయదుఇదిలా ఉంటే రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో ఈ సినిమా గురించి నిర్మాతల్లో ఒకరైన నాగవంశీ కొన్ని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ కూడా చేశారు. లెనిన్ మూవీ చాలా బాగా వస్తుందని, సినిమాను ఈ ఇయర్ మార్చిలో రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నట్టు ఆయన చెప్పారు. లెనిన్ మూవీ చూశాక అక్కినేని ఫ్యాన్స్ ఎవరూ డిజప్పాయింట్ అవరని, ఈ మూవీ కంటెంట్ విషయంలో తాము చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నట్టు వంశీ తెలిపారఅఖిల్ కు కీలకంగా మారిన లెనిన్ సక్సెస్అయితే ఈ సినిమా సక్సెస్ అఖిల్ కెరీర్ కు ఎంతో కీలకం. కెరీర్ స్టార్టింగ్ నంచి ఇప్పటివరకు అఖిల్ ఖాతాలో ఒక్క సాలిడ్ హిట్ కూడా లేదు. ఏజెంట్ సినిమా బ్లాక్ బస్టర్ అవుతుందనుకుంటే అది టాలీవుడ్ లోని భారీ డిజాస్టర్లలో ఒకటిగా నిలిచింది. అందుకే అఖిల్ కూడా ఈ సినిమా కోసం ఎంతో కసిగా వర్క్ చేస్తున్నారు.

## 40 దాటిన తర్వాత నెంబర్ వన్ గా!

ఏ నటికైనా వయసుతో పాటు, అవకాశాలు తగ్గుతుంటాయి. దర్శక, నిర్మాతలు, హీరోలు కొత్త భామల వైపు చూస్తుం టారు. సినిమాకు కొత్త ఫేస్ అయితే ఫ్రెష్ ఫీలింగ్ అందించగల్గుతామని భావిస్తారు. కానీ లేడీ సూపర్ స్టార్ నయనతార విషయంలో మాత్రం దర్శక, నిర్మాతలు అలాంటి ఆలోచన లేకుండా పని చేస్తారనిపిస్తుంది. అలా కాకపోతే నయనతారతో పాటు చాలా మంది హీరోయిన్లు ఇండస్ట్రీకి వచ్చారు. ఆమె తర్వాత వచ్చిన వాళ్లుకూడా చా మంది ఉన్నారు. వారిలో కొంత మంది సినిమాల నుంచి రిటైర్మెంట్ కూడా తీసుకున్నారు. మరికొంత మంది.అద ృష్టమో..మరోటో కలిసి రాక ఛాన్సులందకోలేని అగర్వాల్ , తమన్నా లాంటి వారు కూడా ఫాంలో ఉన్నంత కాలం ఎలా కొనసాగారో తెలిసిందే? కానీ ఇప్పుడు వారికి పెద్దగా అవకాశాలు రావడం లేదు. అప్పుడప్పుడు అవకాశం వస్తే తెరపై కనిపించడం లేదంటే ఏదో యాడ్ లో నటించడం తప్ప హీరోయిన్లగా మాత్రం మునుపటిలా కొనసాగలేదు.



Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com